నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

నవతెలంగాణ-కేతపల్లి

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బీ దూడి చేసిన కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు సరికావని టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి యూసుఫ్ జానీ అన్నారు. బుధవారం కేతేపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు . అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలో అన్ని రహదారులను ప్రియాంక గాంధీ బుగ్గల లాగా తీర్చి దిద్దుతామని బీజేపీ నేత వ్యాఖ్యానించటం దురదృష్టకరం ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ప్రియాంక గాంధీకి క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. మహిళా శక్తులను అంత దిగజార్చి మాట్లాడటం సరికాదు ప్రజలు గమనిస్తున్నారు. తగిన గుణపాఠం నేర్పుతారు అని అన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

నవతెలంగాణ-శాలిగౌరారం



క్రీడలతో మానసికోల్లాం కలుగుతుందని ఎస్ఐ డి. సైదులు అన్నారు. బుధవారం మండలంలోని మాదారం ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సీనియర్ లీడర్ రేపాల మదన్ మోహన్ సహకారం తో విద్యార్థులకు ఎస్ఐ సైదులు స్పోర్ట్స్ కిట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు,మొబైల్, టీవీ సీరియళ్లకు బానిసకావొద్దన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్న శ్రీనివాస్, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, మెంబర్స్ గుండ్ల రామ్మూర్తి, దామెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, డి. రామ్మూర్తి,పిఈటి మయూబ్, విద్యార్థులు పాల్గొన్నారు.



వామ్మో... చలి

- రాత్రిపూట తగ్గిన ఉష్ణోగ్రతలు.. పెరిగిన తేమ శాతం
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- ధరలు పెరిగాయి.. స్వెటర్ ల కొనుగోలు తగ్గాయి..
- ఉదయం పూట, రాత్రి సమయంలో ప్రయాణాలు వద్దు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మాత్య

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు ఉష్ణోగ్రత తగ్గి తేమ శాతం పెరిగి చలి ప్రభావం ఎక్కువైంది. చలి పంజా విసురుతుంది. వృద్ధులు, పిల్లలు, ఆస్తమా ,శ్వాసకోశ వ్యాధుల వారు ఇబ్బందుల గురవుతున్నారు. సామాన్య ప్రజలు సైతం చల్లటి వాతావరణంతో బయటికి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూలి పని చేసేవారు ఉద్యోగులు సైతం ఇబ్బంది పడుతున్నారు.

తేమ శాతం తగ్గుదలతో చర్మ రక్షణ శక్తి తక్కువ

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్ల పగుళ్ల ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్ల వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

అస్తమా ఉంటే అవస్థే

అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

నీరు వేడిచేసి తాగాలి

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి



చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది.

గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్ల ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు.

ధరలు పెరిగాయి.. స్వెటర్ ల కొనుగోలు తగ్గాయి..

చలి ప్రభావం పెరగడంతో చలిని తట్టుకునే విధంగా సహజంగా నూలు వస్త్రాలు స్వెటర్ల కొనుగోలు చేయడం జాగ్రత్తలు తీసుకోవడం సహజం. ఈ ఏడాది చలి ప్రభావం ఎక్కువ ఉన్నప్పటికీ స్వెటర్ల కొనుగోలు తగ్గిందని వ్యాపారస్తులు వాపోతున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ధరలు రెండింతలు కావడం వల్ల సామాన్య ప్రజలు సైతం కొనుగోలు చేయడానికి ఇష్టపడడం లేదు. నల్లగొండ పట్టణంలో క్లాక్ టవర్ సెంటర్ లో. రోడ్డు వెంబడి ఫుట్ పాత్ పై ఏర్పాటుచేసిన వ్యాపార సముదాయాలను మున్సిపాలిటీ యాజమాన్యం అద్దె విధించింది. . దీంతో అంతంతమాత్రాన వ్యాపారం చేసుకునే వారు ధరలు పెంచక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొనుగోలు కూడా తగ్గిపోయాయి.

ఉదయం పూట, రాత్రి సమయంలో ప్రయాణాలు వద్దు

జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మాత్య



రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు తెల్లవారు జామున , రాత్రిపూట ప్రయాణం శ్రేష్ఠం కాదని జనరల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మాత్య పేర్కొన్నారు. చలికాలంలో వృద్ధులు. పిల్లలు, గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్త లు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చలికాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చలికాలంలో ఆహార అలవాట్ల లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ..

మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్లాక్‌టవర్ సెంటర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 3వరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ మొత్తం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ హయాంలో. ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 8 ఏండ్లు గడుస్తున్నా పేదలకివ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పేద ప్రజలను గుర్తించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడానికి. అటు నాయకులకు ఇటు అధికారులు చోద్యం చేస్తున్నారని ఆరోపించారు. మంజూరు చేసి. ఇప్పటివరకు 3500 ఇండ్లు మాత్రమే వివిధ స్థాయిలో నిర్మాణం జరిగిందన్నారు. నల్లగొండ పట్టణంలో 552 ఇల్లు నిర్మాణం చేసి నల్లగొండ పట్టణంలో లాటరీ ద్వారా గుర్తించిన పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఈ నెల 26 నాటికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. **డీవైఎఫ్ఐ మద్దతు :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ చేస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరానికి డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, నలగొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తిక్, గుండాల నరేష్, ఉపాధ్యక్షులు మహేష్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం , పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, కో కన్వీనర్ గంజి నాగరాజు, లబ్ధిదారులు సుజాత, నగీన, విజయలక్ష్మి ,అన్నపూర్ణ, రజిత, కల్లూరు లక్ష్మి, సుల్తాన్ రవీంద్రమ్మ ,శివకుమారి, ప్రభాకర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఆదిత్య విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్గొండ లోని స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకి, ఆదిత్య పాఠశాల పదవ తరగతి విద్యార్థిని గంట సహస్ర రెడ్డి ఎంపికైనట్లు, పాఠశాల కరెస్పాండంట్ మారుతీ అమరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం విద్యార్థిని ని మెడల్ తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మారుతీ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను, వివిధ రంగాలలో నిష్ణాతులని చేయుటకి ఆదిత్య అన్నీ సౌకర్యాలని కలిపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-కేతపల్లి



ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా డ్రైవ్ మోడ్‌లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి ఫైళ్లను, ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సక్సేషన్, మ్యుటేషన్లను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, ఎక్కువ రోజులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని అన్నారు. భూమి సమస్యలతో పాటు, ఇతర రెవిన్యూ అంశాలకు సంబంధించిన పిర్యాదులన్నీ సకాలంలో పరిష్కరించి సమస్యలు లేని కార్యాలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఎలాంటి సమస్య లేకున్నా పదేపదే సమర్పించే బోగస్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి కేంద్రకరించి మరోసారి దరఖాస్తు చేయకుండా చర్య తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బండపాలెం గ్రామానికి చెందిన భూమి సమస్యపై వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడారు. భూమి మోకా పై ఉన్నవారు, పట్టా వివరాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాదం ఉన్న భూమి విషయం లో ఇరువైపులా నిరభ్యంతర ధ్రువపత్రాన్ని తీసుకొని భూమి మోకా మీద ఉన్న వారికి నిబంధనల ప్రకారం పట్టా చేయాలని తహసిల్దారు మధుసూదన్ రెడ్డికి సూచించారు. ఎంపిడిఓ తో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం కొరవకుండా చర్యలు తీసుకోవాలని ,ఇందిరమ్మ ఇండ్ల సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై సూచనలు చేశారు. తరచు పాఠశాలలు,ఇతర సంస్థలు సందర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి, బి ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు ఉన్నారు.

నాణ్యతలేని సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



గురుకులాల్లో పాడైన పండ్లు ,కుళ్లిపోయిన కూరగాయలతోనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతుందని, తక్షణమే నాసిరకం వస్తువులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో దొడ్డికొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్‌తో కలిసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ల ఘటనలు అయి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రుల పాలవుతున్నారన్నారు. గురుకులాల్లో ఆర్సీఓలు , జెడ్ఓలు సరైన పర్యవేక్షణ లేక విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోకపోవడం ప్రధాన కారణమన్నారు. మార్కెట్లో గుడ్డు ధర రూ.7, పండ్లు50నుంచి రూ. 60వుంటే , టెండర్ రూ.30, రూ.40లకు పాడితే , లీటర్ పాల ధర మార్కెట్లో 70 రూపాయలు ఉంటే 40 కు టెండర్ పాడి నాణ్యమైన సరుకులు సరఫరా చేయడంలేదన్నారు. తక్షణమే గురుకులాల్లో, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో టెండర్ల ద్వారా వచ్చే ప్రతి టెండర్ దారులతో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు నవదీప్, కిరణ్ సాయి, జోసెఫ్ కుమార్ ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సంక్షేమ హాస్టల్లో నాసిరకం వస్తువులు సరఫరా చేయడం వల్ల వాటిని తిని విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కింద అనారోగ్యాల ఫాలౌవుతున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ కూరగాయలు పండ్లు నిత్యావసర వస్తువుల సరఫరా చేసేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం టెండర్లు పిలుస్తుందని అందులో పాల్గొన్న కాంట్రాక్టర్లు మార్కెట్ ధరలకు తక్కువగా వస్తువులను సరఫరా చేస్తామని కోడ్ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాష్, అఖిల్, కార్తీక్, అరుణ్, కిషోర్, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : గురుకులాల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే సంక్షేమ వసతి గృహాలపై అధికారులు హడావుడి చేయడం దారుణమని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వరుసగా గురుకులాలలో ఫుడ్ పాయిజన్ అవుతున్న అధికారులు స్పందించడం లేదన్నారు. గురుకులాలలో టెండర్లు పంపించే పాడైన పండ్లు, కుళ్ళిన కూరగాయలతో గురుకుల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతుందన్నారు. వెంటనే టెండర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు సంపత్, బబ్లు, సందీప్, మహేష్, రాము పాల్గొన్నారు.



ఫొటోగ్రఫీలో మనోహర్‌కు మరో జాతీయ అవార్డు

నవతెలంగాణ-నకిరేకల్

ఒరిస్సా బోండాస్ లో జరిగిన హుస్సేన్ ఖాన్ సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ లో నకిరేకల్ కు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ గునుగుంట్ల మనోహర్ కు జాతీయస్థాయి అవార్డు లభించింది. అంతరించిపోతున్న గిరిజన జాతి బోండా తెగ, వారి సాంప్రదాయ వేషధారణ నృత్యాలు జీవనశైలి పై ఒడిశా రాష్ట్ర పరిసర ప్రాంతాలలో నిర్వహించిన ఫోటో వర్క్ షాప్ లో ఈ అవార్డు లభించినట్లు మనోహర్ విలేకరులకు తెలిపారు. మనోహర్ కు జాతీయ అవార్డు రావడం పట్ల నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

రోడ్డు వేయాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ఎస్టీ కార్పొరేషన్ నిధుల నుండి మంజూరు అయిన జగ్గు తండా నుండి వయా సాగర్ ఎడమ కాలువ మీద నుంచి వెళు న్న బీటీ రోడ్డుని అర కిలోమీటర్ దూరంలో ఉన్న సామ్య తండా వరకు కలపాలని ఆ తండా మహిళలు బుధవారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర కిలోమీటర్ దూరంలో ఉన్న సామ్య తండాకు రోడ్డు మంజూరు చేయించి గిరిజనులకు రాకపోకలకు సౌకర్యం కల్పించాలని కోరారు. .కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమల చంద్రకళ బిక్షం, నాయకులు తంగెళ్ల సత్తిరెడ్డి, ఎలకాని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు



గుర్రం శకుంతల చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ కి చెందిన గుర్రం అంతయ్య సతీమణి గుర్రం శకుంతల దశదినకర్మ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేర్వేరుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ట నిఘా

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



దొంగతనాల నివారణకు జిల్లాలో పటిష్ఠ నిఘా, ప్రత్యేక బృందాలు ఏర్పాటు. చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు..జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లాలో దొంగతనాలు నివారణకు పగలు రాత్రి పటిష్ఠ గస్తీ నిర్వహించాలని, పాత నేరస్తుల కదలికలపైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. రాత్రి,పగలు అన్ని ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా గస్తీ నిర్వహించాలని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానిత వ్యక్తుల కదలికల పైన నిఘా పెట్టాలని అన్నారు .ప్రతి కాలనిలలో ముఖ్యమైన కూడలిలో,రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని గీతా మందిర్ లో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవస్థానం లో అధ్యయనోత్సవ సహిత ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఈనెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశి మహోత్సవం ప్రత్యేక పూజలలో పాల్గొవాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బండారు కుశలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు యాదగిరి, ప్రసాద్ పాల్గొన్నారు..

ఇండస్ట్రియల్ సబ్సిడీలు కొనసాగించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-నకిరేకల్



నిరుపేదలకు, నిరుద్యోగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వాహనాలు, పరిశ్రమలు, స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే సబ్సిడీలను యథావిధిగా అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 1 నుండి టాక్స్ మోటర్ క్యాబ్ సబ్సిడీలు ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికే మూడేళ్లగా సబ్సిడీలు రావడం లేదన్నారు. బ్యాంకులకు రుణాలు కట్టకపోవడం వల్ల జప్తు చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు సిహెచ్ రామస్వామి, వంగూరివెంకన్న వి. నాగార్జున, వి. జమదగ్ని, ఎం. అశోక్ , సైదులు, విజయేందర్ పాల్గొన్నారు.

కేటీఆర్ పై రాజకీయ కక్ష సాధింపు

- ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై పెట్టిన కేస్ ఫాల్స్ కేసు అని, కుట్రపూరితంగా కేసు పెట్టారని, ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపు కేసు అని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు విచారణ చేసుకోండి అని చెప్తే కాంగ్రెస్ పార్టీ, మంత్రులు, అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో మోసపు పాలన, డైవర్షన్ పాలన నడుస్తుందన్నారు. రైతు భరోసాలో 15 వేలు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ పై వెల్లువెత్తిన ఆగ్రహాన్ని పక్కదారి పట్టేలా కేటీఆర్ పై కేసులు పెడుతున్నారన్నారు. ఈడి , ఏసీబీ లు పోటీలు పడి మరీ కేసులు పెడుతున్నాయన్నారు. కేటీఆర్ కేస్ లకు భయపడే వ్యక్తి కాదన్నారు. పోరాటం వాళ్ళ రక్తంలోనే ఉందన్నారు. కేసీఆర్ లాంటి గొప్ప పోరాటయోధుడి కుమారుడు కేటీఆర్ అని అన్నాడు. రేవంత్ రెడ్డి నోట్ల కట్టలతో ఏసీబీ కి అడ్డంగా దొరికిన దొంగ, పట్టపగలు అడ్డంగా దొరికిన రేవంత్ కు అన్ని దొంగ బుద్దిలే ఉన్నాయని, ఇవి అన్ని ప్రజలకు తెలుసు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మరు పోయిన నాగార్జున ముదిరాజ్, కోటేష్ యాదవ్, షరీఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

భూరికార్డుల్లో అవకతవకలు పరిశీలించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ రెవెన్యూ శివారులో ఉన్న తమ భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల్లో అవకతవకలు జరిగాయని, విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరుతూ పట్టణానికి చెందిన ఉబ్బపల్లి రాములమ్మ బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణ శివారులోని సర్వే నెం.710, 711లలో తమకు 16.36 ఏకరాల భూమి ఉందని, ఈ భూమిని తమ పాలివాండ్లు అందరు కలిసి కొంతమందికి విక్రయించారని తెలిపారు. మా అత్తగారైన ఉబ్బపల్లి లచ్చమ్మ పేరు మీద ఉన్న సర్వే నెం.711లో 31గుంటలు ఎవరికి అమ్మలేదని, 2018 వరకు పహణీలో ఉబ్బపల్లి లచ్చమ్మ పేరు మీద కొనసాగామని తెలిపారు. భూమి సేద్యం కూడా చేసినట్లు వివరించారు. 2023 ఆగస్టు వరకు కబ్జాలోనే ఉన్నామన్నారు. 2023 ఆగస్టులో ముప్ప అంకయ్య, వెంగమ్మ వారి సంబంధీకులు కొంతమంది దౌర్జన్యంగా తమ భూమి చుట్టు ప్రహరీ గోడ పెట్టారని పేర్కొన్నారు. చట్టప్రకారం భూమికి వారసులైన తమకు హక్కు లేకుండా ప్రహరీ గోడ నిర్మించి బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నెంబర్ 711లో 31గుంటల భూమి రికార్డులను పరిశీలించి విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందచేశారు.

దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవూర



దాతల సహకారం అభినందనీయమని , విద్యార్థులకు టైలు, బెల్టులు, బ్యాడ్జిలు అందించి నందుకు వారిని ఎప్పటికి గుర్తుంచుకుంటామని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. బుధవారం మండలంలోని వెల్మ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మగోని నాగరాజు ఉచితంగా అందించిన టైలు, బెల్టులు, బ్యాడ్జిలు విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు రూ.10వేలతో టైలు, బ్యాడ్జిలు, బెల్టులు ఉచితంగా పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ తో మెలిగి బాగా చదివి పదవతరగతిలో పది జీపిఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, దాతలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు.అనంతరం ధాతను, ఎంఈఓలను ఉపాధ్యాయులు ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చీదెళ్ల శ్రీనివాస్,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, వసంత కుమార్, హిమవంత రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రామాంజి రెడ్డి, సమత, శకుంతల, వెంకటయ్య,వ్యాయామ ఉపాధ్యాయుడు నిమ్మల లెనిన్ బాబు, అయోషా, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మెన్ లక్ష్మి సురేందర్ పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌ఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించారు. కొంతమంది సిబ్బంది సంతకాలు హాజరు రిజిస్టర్ లేకపోవటంతో ఇంకా కార్యాలయానికి సిబ్బంది ఎందుకు రాలేదని అడగగా వారు క్షేత్ర స్థాయి పర్యటనకి వెళ్లారని సిబ్బంది తెలుపగా.. క్షేత్ర స్థాయి పర్యటనకి వెళ్లే సిబ్బంది కొరకు కదలికల రిజిస్టర్ (మువెంట్ రిజిస్టర్) నిర్వహించాలని అధికారులకి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పరిపాలన అధికారి డాక్టర్ శ్రీశైలం, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాజియా పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-అర్వపల్లి



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని పర్సయిపల్లి, వెలుపుచర్ల కోడూరు గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పర్సాయపల్లిలో రూ.2లక్షల ఎస్డీఎఫ్ నిధులతో మంజూరైన కల్వర్టు నిర్మాణ పనులకు, వేల్పుచర్ల గ్రామంలో రూ.20లక్షలతో ఉపాధి హామీ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కోడూరు గ్రామంలో రూ.12లక్షలతో మంజూరైన అంగన్వాడీ కేంద్రానికి, రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎస్సీబీసీ కమ్యూనిటీ హాళ్ళను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొరపిడత అవిలయ్య, గుడిపల్లి మధుకర్ రెడ్డి, సామ అభిషేక్ రెడ్డి, జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, దాసరి సోమయ్య, మహారాజు, ఊట్కూరి రవీందర్, రవీందర్ యాదవ్, అంజయ్య,చెంచల శ్రీనివాస్, కుంట్ల సురేందర్ రెడ్డి, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్టీలకు పెండింగ్ రూ.5,725 కోట్లు విడుదల



నవ తెలంగాణ ఎఫెక్ట్..

- ఉమ్మడి జిల్లాకు రూ.125.60 కోట్లు
- నేరుగా మున్సిపల్ ఖాతాల్లో జమ
- గట్టెక్కనున్న మున్సిపాలిటీలు
- ఉద్యోగులు, సిబ్బందికి జీతాల చెల్లింపు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో మున్సిపాల్టీలలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కుంటుపడిన అభివృద్ధితో ఇబ్బందులు పడుతున్న పురపాలక సంఘాలకు ప్రభుత్వం పెండింగ్ నిధులు విడుదల చేస్తూ తీపికబురు వినిపించింది. గత బీఆర్‌యస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో 2019 నుంచి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా లభించిన స్టాంప్ డ్యూటీని ప్రభుత్వం ఈ నెల 3న మునిసిపల్ జనరల్ ఫండ్ ఖాతాల్లో జమచేసింది. స్టాంప్ డ్యూటీ విడుదలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేయగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఐదేళ్ల స్టాంప్ డ్యూటీని రాష్ట్రంలోని 144 కార్పొరేషన్లు, మునిసిపాలిటీలకు సుమారు రూ.5,725 కోట్లను ఒకే దఫాలో విడుదల చేసింది. అయితే రాష్ట్రంలో కార్పొరేషన్లలో అత్యధికంగా జీహెచ్ఎంసీకి ఏకంగా సుమారు రూ.3వేల కోట్ల పైబడి, మునిసిపాలిటీలలో అత్యధికంగా నార్సింగికి రూ.281 కోట్లు, మణికొండకు రూ.231 కోట్లు జమయ్యాయి. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 20 మున్సిపాలిటీలలో ఐదేండ్ల స్టాంప్ డ్యూటీ పేరిట రూ.125,60,82,347 ఆదాయం సమకూరింది. దీంతో మున్సిపల్ జనరల్ ఖాతాలు కాసులతో గలగలమంటున్నాయి.

డిశంబర్ 21న నవతెలంగాణ దిన పత్రికలో మెయిన్ పేజీలో ప్రచురితమైన జీతాలకు నిధుల్లేవ్ వార్తకు స్పందించిన ప్రభుత్వం రిజిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ నుండి 2019 నుండి రావలసిన స్టాంపు డ్యూటీని శుక్రవారం 3వ తేదీన మున్సిపల్ ట్రెజరీ అకౌంట్‌లకు బదిలీ చేశారు. అదేవిధంగా బకాయి గల పట్టణ ప్రగతి నిధులను మున్సిపల్ అకౌంట్‌లలో జమచేశారు. కమిషనర్లకు అందిన ఉత్తర్వులు ప్రకారం స్టాంపు డ్యూటీ ద్వారా వచ్చిన నిధుల నుండి సిబ్బంది బకాయి వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, పెండింగ్ విద్యుత్ చార్జీలకు ఉపయోగించు కోవాలని ప్రభుత్వం పేర్కొంది. సీడియంఎ నుండి అనుమతి వచ్చిన తర్వాత ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించింది. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి స్థానిక సంస్థలకు వెళ్లాల్సిన స్టాంప్ డ్యూటీ ఆదాయాన్ని పాత పద్ధతిలో నేరుగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో మున్సిపాలిటీలకు ఆర్థిక కష్టాలు తీరనున్నాయి. ఇదే జరిగితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీలకు ఏటా కోట్లాది రూపాయల నిధులు నేరుగా ఖాతాల్లో జమకానున్నాయి.

స్టాంప్ డ్యూటీ పేరిట భారీ ఆదాయం

క్రయవిక్రయాల సందర్భంగా రిజిస్ట్రేషన్ శాఖ 7.5 స్టాంప్ డ్యూటీని వసూలు చేస్తోంది. ఆ మొత్తం నుంచి స్థానిక సంస్థలకు స్టాంప్ డ్యూటీగా 5.5 శాతం, ట్రాన్సుర్ డ్యూటీగా 1.5శాతం, రిజిస్ట్రేషన్ ఫీజుగా 0.5 శాతంగా పరిగణిస్తారు. ప్రతీ రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ చెల్లించిన వెంటనే రిజిస్ట్రేషన్ శాఖ ఖాతాలో జమవుతుంది. అక్కడి నుంచి నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఆయా స్థానిక సంస్థల ఖాతాలకు చేరుతుంది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నిధులను మున్సిపాలిటీలకు ఇవ్వకుండా ప్రభుత్వం నేరుగా తీసుకోసాగింది. ఆ తరువాత పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి పేరుతో ప్రతినెలా కొన్ని నిధులను స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేశారు. వీటితో ఆయా మున్సిపాలిటీలు, పంచాయతీల్లో అభివృద్ధి పనులను చేపట్టేవారు. గత ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి ఈ నిధుల విడుదలను ప్రభుత్వం నిలిపివేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణ ప్రగతి, పల్లెప్రగతి పథకాలను నిలిపి వేశారు. దీంతో గడిచిన ఏడాదిన్నర కాలంగా నిధు లులేక మున్సిపాలిటీల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. పనులను చేసిన కాంట్రాక్టర్లకు సైతం కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఉమ్మడి నల్గొండ జిల్లాకు రూ.125.60 కోట్లు

ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిళ్ల గడువు మరో 17 రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పురపాలక సంఘాలకు నిధుల వరద పారనున్నది. ఈ నేపథ్యంలో పరిశీలిస్తే నల్లగొండ మునిసిపాలిటీకి రూ.28,38,31,540, సూర్యాపేటకు రూ.26.34.49.000, కోదాడ రూ.18,78,31,389, భువనగిరి రూ.24,30,60,317, మిర్యాలగూడకు రూ.148247,108, హుజూర్‌నగర్ రూ.8,63,71,752, తిరుమలగిరి రూ.1,82,85,918, నేరెడుచర్ల రూ.1,80,38,954, చౌటుప్పల్ 11.96.89,758, పోచంపల్లి 4,07,43,250, ఆలేరు రూ.3,58,45,783, యాదగిరిగుట్ట రూ.3,10,91,810, దేవరకొండ రూ.2,30,90,193, హాలియా 2,20,96,559, నకిరేకల్ రూ.2,11,16,975, చిట్యాల రూ.1,60,68,000, మోత్కూరు రూ.1,52,57,814, చండూరు రూ.89,54,324, అత్యల్పంగా నందికొండ మున్సిపాలిటీకి రూ.77,380 ఆదాయం సమకురింది.



పన్నులతో మునిసిపాలిటీకి ఆదాయం..

అనూహ్యంగా ఐదేళ్ల స్టాంప్ రూపేనా చెల్లించే పన్నులతో మునిసిపాలిటీకి ఆదాయం లభిస్తుంది. పన్నుల వసూళ్లన్ని మునిసిపల్ జనరల్ ఖాతాలో జమవుతాయి. ప్రభుత్వాలు జారీ చేసే గ్రాంట్లు ప్రత్యేక ఖాతాల్లో జమచేస్తుంటారు. జనరల్ ఖాతా నుంచి విద్యుత్ చార్జీలు, నీటి కొను గోలు చార్జీలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, శానిటరీ, ఇతర అభి వృద్ధి పనులను చేపడుతుంటారు జనరల్ ఫండ్ వినియోగంపై మునిసిపల్ కౌన్సిల్దే సర్వాధికారం.ఇదిలా ఉండగా కౌన్సిల్ గడువు 3 వారాల్లో ముగియనుండడంతో స్టాంప్ డ్యూటీ పేరిట వచ్చిన ఆదాయంతో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశాలు అంతంతగానే ఉన్నట్లు తెలుస్తోంది. కౌన్సిల్ గడువు ముగిసిన అనంతరం మునిసిపాలిటీ వారీగా ప్రభుత్వం నియమించే ప్రత్యేక అధికారి అనుమతులతో పనులను చేపట్టాల్సి ఉంటుంది.అయితే కౌన్సిల్ గడువు ముగిసే లోపు ఒక్క కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగనుండడంతో స్టాంప్ డ్యూటీ నిధులతో నూతన పనులను తమ హయాంలోనే ప్రతిపాదించాలని పార్టీలకతీతంగా కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.

26తో ముగియనున్న పాలక వర్గాల పదవీకాలం

జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీకాలం ఈ నెల 26వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే స్టాంప్ డ్యూటీ నిధులను మున్సిపాలిటీల ఖాతాల్లో జమ చేయనుంది. నిధులు ఎలా, ఏయే పనులకు ఖర్చు చేయా లో గైడ్లెన్స్ ను కూడా ప్రభుత్వం విడుదల చేయనుంది. ఈ నిధులను జిల్లా అదనపు కలె క్టర్ అనుమతితో మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు ఖర్చు చేయనున్నారు. మున్సిపా లిటీల్లో అభివృద్ధి పనులను చేపట్టిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని పలువురు అంటున్నారు.

ప్రజాకోణంలో నవతెలంగాణ వార్తలు: ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రజాకోణంలో అణగారిన వర్గాల సమస్యలను ప్రజలకు తెలియజేసే పత్రిక నవతెలంగాణ అని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిజాయితీగా పనిచేసే పత్రిక అన్నారు. అలాగే నైతిక విలువలను పాటిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటూ ముందు ముందు కూడా ఇంకా ప్రజా కోణంలో వార్తలు రాస్తూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాయకులు ధరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్, కందుకూరి అంబేద్కర్, పత్తేపురం సుధాకర్, పాలెపు చంద్రశేఖర్, కందుకూరి లక్ష్మయ్య, మద్దిరాల మండల నాయకులు పచ్చిపాల వెంకన్న, వల్లపు రవి, నాగారం మండల నాయకులు నాతి వీరమల్లు గౌడ్ (ఎంపీటీసీ), పానుగంటి నరసింహారెడ్డి, వల్లాల భాను ప్రకాష్, పరుశురాం, తీగుల్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

నవతెలంగాణ-సూర్యాపేట



రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి ఆరోపించారు. కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో నిత్యవసర వస్తువుల ధరలపై సర్వే నిర్వహించి మాట్లాడారు. ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై ధరలబారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై, విద్యార్థులపై, యువతి లపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గోరంగా వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు మేకన పోయిన సైదమ్మ, పిండిగా నాగమణి, భద్రమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

ఆదర్శ మహిళ సోమా సరోజిని



నవతెలంగాణ-సూర్యాపేట

మరణములోనూ జీవించిన ఆదర్శ మహిళ సోమా సరోజినీ అని స్పందన శరీర అవయవ దాన సంస్థ అధ్యక్షులు గుండా రమేష్ తెలిపారు. బుధవారం స్థానిక 48వ వార్డుకు చెందిన సోమ సరోజిని(85) అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నివాళులు అర్పించి మాట్లాడారు. సోమా సరోజిని జీవించి ఉన్నంతకాలం సమాజానికి సేవలందిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని కొనియాడారు. తాను మృత్యువుతో పోరాడుతూ తన మరణం పిదప శరీర భాగాలను ఆపదలో ఉన్న అవసరమైన వారికి దానం చేయాలని సంకల్పించగా వారి కుటుంబ సభ్యులు గుంటూరు రవి, నాగలక్ష్మి దంపతులు ఆమె ఆశయాన్ని నెరవేరుస్తూ పార్థివ దేహాన్ని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహావీర్ వైద్య కళాశాలకు విద్యార్థుల పరిశోధన నిమిత్తం అందజేయడం జరిగిందని తెలిపారు. ఆమె త్యాగనిరతిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన శరీర అవయవదాన సంస్థ ప్రధాన కార్యదర్శి మిట్టగోల కోటయ్య, కోశాధికారి పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనలో ఆయిల్ ఫామ్ రైతులు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకునేందుకు తుంగతుర్తి డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన పలువురు రైతులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లాలోని అంపాపురం గ్రామ క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఈ మేరకు జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తుంగతుర్తి డివిజన్ మండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖాముకి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యానవన శాఖ అధికారిని ప్రమిత,పతాంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ అశోక్,క్షేత్ర సహాయకులు ముత్యంరాజు, భద్రాచలం, నాగరాజు,రమేష్ కరుణాకర్ ఏఈఓలు సత్యం, సాయిరాజు, శ్రీనివాస్, మౌనిక పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులుగా ఉండాలి: డీఈఓ



నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులుగా ఉండాలని డీఈఓ కె.అశోక్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 సంవత్సరం డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. టీయూటీఎఫ్ సంఘ సభ్యులు సమాజ నిర్దేశకులుగా ఉండాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం వృత్తి నిబద్ధతతో విద్యా బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, సెక్టోరియల్ అధికారి యర్రంశెట్టి రాంబాబు ,టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దామెర శ్రీనివాస్,తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర కోశాధికారి బెల్లంకొండ పర్వతాలు,రాష్ట్ర నాయకుల ధరణికోట రవి కుమార్,యర్రంశెట్టి చలమంద రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి అరవిందు,కస్తూరి కిషన్ ప్రసాద్ ,జిల్లా నాయకులు కటకం నరసింహ స్వామి,మహ్మద్ షఫీ,దంతాల జవహర్,నోముల వెంకన్న,తాటిపాముల శ్రీనివాస చారి,గన్న శ్రీనివాస్,అక్కినపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాలు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం మామిడాల మరియు వెలిశాల గ్రామాలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలు మరియు వెలిశాల గ్రామంలో 1.40 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే మందుల సామేలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే తుంగతుర్తి నియోజకవర్గం లో 1203 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోగలిగామన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రజలందరి ఆశీస్సులతో నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధిలో నిలబెట్టడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాయకులు ధరావత్ జుమీలాల్, పేరాల వీరేష్, కందుకూరి అంబేద్కర్, కందుకూరి లక్ష్మయ్య, శాగంటి రాములు, సుధాకర్, ప్రేమ్ ప్రసాద్, అబ్బాస్, పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మద్దిరాల

ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ట్రాక్టర్ ను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై యం.వీరన్న తెలిపారు. బుదవారం తెల్లవారు జామున మర్రిపెడ మండలము వెంకం పాడు గ్రామానికి చెందింన బదావత్ గణేశ్ తండ్రి లచ్చు తన ట్రాక్టర్ తో పీర్యతండ శివారుణ గల పాలేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా పీర్యతండ నుండి మర్రిపెడ కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సమాచారం మేరకు పీర్యతండ గ్రామ శివారుణ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-మఠంపల్లి

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తతండాలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. బానోతు తావు(43) అనే వ్యక్తి తనవ్యవసాయ భూమి వద్ద ట్రాన్స్ఫార్మర్‌ను ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ గురై మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య పార్వతి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్నామని ఎస్సై పి.బాబు తెలిపారు. మృతునికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పాలకీడు



ఈనెల 25 నుండి 28వ వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పగడాల మట్టేష్ , నాయకులు గుర్రం ధనమూర్తి, దొంగల వెంకటయ్య,వడ్డే సైదయ్య, అర్లపూడి వీరభద్రం, పరంగి కృష్ణ, మల్లారెడ్డి, నన్నెపక రమేష్, ఏసురత్నం పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం

- డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ సైదులు



నవతెలంగాణ-తుంగతుర్తి

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు గతంలో రూ.8కోట్లు ఉన్న సొసైటీ టర్నోవర్ ను ఐదేళ్ల కాలంలో రూ.25కోట్లకు చేర్చినట్లు,పాలకవర్గం సొసైటీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ మోడెం శ్రీలత,డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎనగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య,ఈదప్ప,ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు అభినందన రివార్డ్

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రావుల ఆంజనేయులు నల్లగొండ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అధికారి లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా రూ.3వేల రివార్డు బుధవారం అందుకున్నారు. ఇటీవల తిరుమలగిరి మండలం వెలిశాల వద్ద భారీ ఎత్తున లారీలో అక్రమంగా తరలిస్తున్న బెల్లం నిల్వలు, సారాయి పట్టివేతలో చాకచక్యంగా పనిచేసినందుకు ఆయనను అధికారులు అభినందించి రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐ రజిత, ఎస్సైలు మూర్తి, జయప్రకాష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలివ్వాలి

- వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులు-పాలకుల వాగ్దానాలు-సంక్షేమ పథకాల అమలు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు (ఎంసీపీఐ)వరికుప్పల వెంకన్న, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, బహుజన మహాసభ రాష్ట్ర కమిటీ సభ్యులు నారా బోయిన వెంకట యాదవ్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, ఏసి టీ యు జిల్లా నాయకులు నజీర్, సీ యు సీ జిల్లా నాయకులు కరీం,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్, సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్, ఐద్వా జిల్లా నాయకురాలు మేకన పోయిన సైదమ్మ, పిండిగా నాగమణి, పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు పోలేబో పోయిన కిరణ్ , ప్రైవేటు టీచర్ల సంఘం జిల్లా కార్యదర్శి జె ,నరసింహారావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, జంపాల స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళా అధికారులను వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-కోదాడ టౌన్

సూర్యాపేట జిల్లాలో ఐసీడీఎస్ శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులైన అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లను టార్గెట్‌గా చేసుకుని వారికి ఫోన్ కాల్స్, వాట్సప్ కాల్స్, అసభ్య మెసేజ్లు చేస్తూ బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తున్న మహా కేటుగాడి భాగోతాన్ని కోదాడ పోలీసులు అరికట్టారు. బుధవారం కోదాడ డీఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా తుప్రాన్ మండలం కొనాయిపల్లి గ్రామానికి చెందిన పంది.యాదగిరి(24) హైదరాబాద్‌లో ప్రయివేట్ జాబ్ చేస్తున్నాడు. ఆరు నెలల క్రితం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ల యొక్క ఫోన్ నెంబర్లు గూగుల్లో సర్చ్ చేసి వారి సమస్యలను పరిష్కరిస్తానని వారికి మాయమాటలు చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు ఇవ్వని వారిని బూతులు తిట్టి సెక్సువల్‌గా వేధింపులకు గురి చేశాడని తెలిపారు. కోదాడకు చెందిన సూర్యకళ సెల్ నెంబర్‌ను గూగుల్లో తీసుకొని తన యొక్క నెంబర్ నుండి ఫోన్ చేసి తాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సార్ పర్సనల్ అసిస్టెంట్ నరేష్‌రెడ్డి అని చెప్పి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి, తదుపరి ఆమెను లైంగిక వేధింపులకు గురి చేశాడని తెలిపారు. అదేవిధంగా హుజూర్‌నగర్ మేలచెరువు నూతనకల్ నేరేడుచర్ల పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగన్వాడి సూపర్వైజర్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లను కూడా వేధించాడని తెలిపారు. విజయవాడ వెళ్తున్నాడని సమాచారం మేరకు టౌన్ సీఐ రాము ఆధ్వర్యంలో ఎస్సై రంజిత్ రెడ్డి సిబ్బందితో వెళ్లి యాదగిరిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని విచారించగా తాను చేసిన నేరాలు అంగీకరించాడు. నిందితుడి వద్ద ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని ఏడు క్రిమినల్ కేసులు ఉన్నట్టు గుర్తించారు. ఈ కార్యక్రమంలో కోదాడ టౌన్ సీఐ రాము, టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఐడి పార్టీ స్టాఫ్ శ్రీనివాస్,రామారావు, సతీష్, కొండలు పాల్గొన్నారు.

అడ్డుగా ఉన్నాడని.. భర్తపై హత్యాయత్నం

- నలుగురుపై కేసు నమోదు

నవతెలంగాణ-కోదాడరూరల్

వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భార్య మరో వ్యక్తితో కలిసి పన్నాగం పన్ని రూ.50వేలిచ్చి హతమార్చడానికి యత్నించి కేసు నమోదైన ఘటన నియోజకవర్గంలో మంగళవారం కలకలం సృష్టించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బాలేబోయిన ముత్తయ్య (వెంకయ్య) భార్య ధనలక్ష్మి ఆటోలో గ్రామ గ్రామాన తిరుగుతూ పండ్లమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ముత్తయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో గుడిబండ గ్రామానికి చెందిన గోపి అనే వ్యక్తితో ధనలక్ష్మి పరిచయం పెంచుకొని ఆటో డ్రైవర్గా గోపితో పండ్లు అమ్మేవారు. వారిద్దరికీ వివాహేతర సంబంధం ఉండడంతో గమనించిన భర్త ధనలక్ష్మిని మందలించడంతో అడ్డుగా ఉన్న భర్త ముత్తయ్యను హతమార్చాలని ధనలక్ష్మి గోపీలు పన్నాగం పన్ని తొగర్రాయి గ్రామానికి చెందిన వీరబాబు, జగ్గయ్యపేటకు చెందిన నాగరాజు ఇద్దరు వ్యక్తులకి రూ.50వేలు, సుపారి ఇచ్చి హతమార్చాలి అని చెప్పారు. దీంతో ఆ ఇద్దరు వ్యక్తులు మంగళవారం ఒంటరిగా ఉన్న ముత్తయ్య ఇంటికి వెళ్లి కండువాను మెడకు చుట్టి హత్య చేయాలని ప్రయత్నించగా ముత్తయ్య కేకలు వేయడంతో ఆర్తనాదాలు విన్న చుట్టుపక్కల గ్రామస్తులు రావడంతో ఆ ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. దీంతో ముత్తయ్య రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హత్యాయత్నానికి ప్రయత్నించిన ఇద్దరినీ పన్నాగం పన్నిన ధనలక్ష్మి గోపిని నలుగురిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో పట్ట పగలే గ్రామంలో హత్యాయత్నానికి పాల్పడిన విషయం నియోజకవర్గ వ్యాప్తంగా సంచలనంగా మారింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

రోలర్ స్కేటింగ్ పోటీలకు ఐరిస్ విద్యార్థులు

నవతెలంగాణ-బొమ్మలరామారం



స్పీడ్‌స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో బొమ్మలరామారం మండలంలో యావపూర్ ఐరిస్ విద్యార్థులు రోలర్ స్కేటింగ్ పోటీలో విద్యార్థులు సత్తా చాటి విజేతలుగా నిలిచారు. 10 బంగారు పతకం, 07 రజత 17 కాంస్య పతకంలను సాధించిన విద్యార్థులు అఖిల, సాత్విక్, యశ్వంత్, వరుణ్, మణిదీప్, గోపికృష్ణ, మోహన్, కార్తీక్, భరణి తేజ్, సంతోష్ గెలుపొందారు. అనంతరం డైరెక్టర్ సేత్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈనెల 30న మధురైలో జరిగే జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రుద్ర లక్ష్మి,సిబ్బంది పాల్గొన్నారు.

సంస్థాన్‌లో వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు క్రీడాపోటీలు దోహద పడతాయని గుడి మల్కాపురం మాజీ ఎంపీటీసీ వాలీబాల్ టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. ఈనెల 11 నుండి 13 వరకు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఎన్‌పీఎల్ సీజన్ -2 వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్క రించారు. మొదటి బహుమతి కింద రూ.20,016, రెండవ బహుమతి రూ.15,016, మూడవ బహుమతి రూ.5,016, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 2,016 అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, ఆర్గనైజర్లు సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండగిరిబాబు,చిలువేరు శంకర్,కొప్పు రామకృష్ణ, శ్రీను,సందా శ్రీకాంత్,చిలువేరు మహిపాల్ పాల్గొన్నారు.

కొలనుపాక పరిధిలోని చెరువులు నింపాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామ పరిధిలోని చెరువులను నింపాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో బుధవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హయాంలో గ్రామపరిధిలోని పినచెరువు, అయ్యోరుచెరువు, పెద్దచెరువు, కాశీబుగ్గమీది చెరువులు ఐదేండ్ల నుండి అలుగులు పోశాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామపరిధిలోని చెరువులకు నీరందడం లేదని పేర్కొన్నారు. చెరువులలోకి నీరందేలా చూడాలన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చెరువులు నిండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

ఎమ్మెల్యే వేములవీరేశం చొరవతో మండలకేంద్రానికి చెందిన కొంపల్లి విజయనందనంకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.60 వేల చెక్కును బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపుమధుబాబు, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, మొహమ్మద్ రెహాన్‌మొహమ్మద్ అక్రమ్, పున్నఅమర్, ఆముద లక్ష్మణ్, మహమ్మద్ మహబూబ్‌అలీ, మిర్జా ఖదీర్‌బేగ్, అనంతకుమార్, గొలుసుల ప్రసాద్, మొహ మ్మద్ రిజ్వాన్, కేశవదాసు విజయ్, లవణంసాయి, మహ్మద్‌అజార్, కొంపెల్లి సురేష్, మల్లయ్య పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో గల పీఏసీఎస్ చందుపట్ల పరిధిలోని రైతు దొమ్మాట యాదయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబ వారసులకు రూ. 30వేలను ఆ సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి అధ్యక్షులు మందడి లక్ష్మీ నర్సింహారెడ్డిచే ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురుమహేందర్, సంఘం సిబ్బంది, సీఈఓ నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్‌కు ప్రభుత్వ విప్, బీర్ల అయిలయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో రానున్న స్థానికసంస్థలు, మండల పరిషత్ ఎన్నికలతో పాటు పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని, సామాజిక స్పృహ అలవర్చుకోని కష్టపడి పని చేస్తూ రాజకీయంగా ముందుకెళ్లాలని సూచించారు. శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్, నాయకులు తుంగ కుమార్, బంద్రు జహంగీర్, సీనియర్ పాత్రికేయులు సిరిగిరి స్వామి, బోడ నరేష్, గుండు మహేందర్, అరె భాను ప్రసాద్, కూళ్ళ సిద్ధులు, నాయకులు సుంకరి విక్రమ్, ఉదయ్ కిరణ్, అశోక్, వెంకటేష్, రవీందర్ తదితరులు ఉన్నారు.

9,10,11వ తేదీల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్- వలిగొండ రహదారి ప్రధాన కూడలిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా వర్కట్‌పల్లి, తాళ్లసింగారం, నేలపట్ల, చిన్నకొండూరు ఉపరితల(ఓ.హెచ్.బీఆర్)కు సరఫరా చేసే మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 9,10,11వ తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్ మండల పరిధిలోని ఆరేగూడెం, కాట్రేవు, పంతంగి, గుండ్ల బావి,రెడ్డిబావి, తూంబావి, సైదాబాద్, అంకిరెడ్డి గూడెం, జిల్లేడుచెల్క, ఎస్.లింగోటం, జైకేసారం, అస్సోనిగూడెం, చౌటబావిగూడెం, పెద్దబావిగూడెం, నేలపట్ల, కుంట్లగూడెం, మందోళ్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయచెరువు, చిన్నకొండూరు, రామసముద్రంబావి, పెద్దకొండూరు, నక్కలగూడెం, తంబలోనిబావి, గుడ్డోనిబావి, వెంకటాబావి, మసీద్‌గూడెం, శేరిల గ్రామాల్లో నీటి సరఫరాలో అంతరాయం జరుగుతుందని, సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది నీటిసరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజపేట



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 2025 సం. క్యాలండర్‌ను మంగళవారం కాంగ్రెస్ రఘునాథపురం కార్యాలయం వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో రఘునాథపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుకపెంటయ్య,మాజీ సర్పంచ్ గడిపెల్లి శ్రవణ్‌కుమార్,చల్లురు చిన్న పోచయ్య దొంకేన భాస్కర్ ,కటకం గణేష్, కలకుంట్ల సంపత్, కటకం శివ, బింగి నరేందర్, గొట్టిపాముల సిద్ధిరాములు, ఆడేపు సత్యనారాయణ, బొమ్మనరేష్, శెట్టిరవి,రచ్చ నర్సింహులు , సిద్దులు యాదగిరి, ఆంజనేయులు,మధు, బిదేన చింటూ, బిదేన శ్రీధర్, గవ్వల సిద్ధులు, గోలి ఉదయ్, కిరణ్,అశోక్, దశరథ, నాగరాజు,సిద్దులు, నారాయణ, నర్సింహులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఆ కుటుంబాలకు పెద్ద ఊరట

నవతెలంగాణ-రామన్నపేట

ఆర్థికంగా చితికిపోయిన,అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొందిన అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆ కుటుంబాలకు ఎంతో ఊరటను కలిగిస్తుందని కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు బత్తుల నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.60 వేల చెక్కును బుధవారం అతని భార్య సుశీలమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ అనంత చారి, శ్రీనివాస్‌రెడ్డి, పెద్దోల మల్లేశం, మెండె కృష్ణ, దాసరి మల్లేశం, యూత్ నాయకులు బత్తినినరేష్, గణేష్, దుడ్డుగణేష్, కొమ్ము ప్రశాంత్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ప్రియాంకగాంధీపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

రాజపేట : ఎంపీ ప్రియాంకగాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేశ్‌బిధ్యూరీ చేసిన అనుచితవ్యాఖ్యలను కాంగ్రెస్ మహిళా మండల కమిటీ బుధవారం ఖండించింది. ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు నాగారం రేణుక మాట్లాడుతూ గాంధీ కుటుంబం అంటేనే ప్రపంచ దేశాలకు ఆదర్శమన్నారు. అతన్ని దేశం నుండి బహిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా ఉపాధ్యక్షురాలు పోలోజు విజయలక్ష్మి, టౌన్ అధ్యక్షురాలు ఆకిరెడ్డి ఉమా, నమిలే నర్సమ్మ విజయభాయ్, ఉపేంద్ర పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని ఎంఆర్‌సీలో తపస్-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఎంఈఓ చందా రమేశ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుడుకు జానయ్య, ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్ ,జిల్లా బాధ్యులు పలుగుల రాజు, తమ్మలి శ్రీహరి, కటకం నాందేవ్, తపస్ సభ్యులు వెంకటేశ్వర్లు, నారాయణ, బాలరాజు ,క్రాంతి,రామలింగ చారి, శ్రావణి, శ్రీలత పాల్గొన్నారు.

ఆరుట్ల కమలాదేవి,రామచంద్రారెడ్డిల చరిత్రను పాఠ్యాంశంలో చేర్చేందుకు కృషి

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్





ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డిల చరిత్రను పాఠ్యాంశంలో చేర్చేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గకేంద్రంలో మూడు రోజులుగా నిర్వహించబడుతున్న నియోజకవర్గస్థాయి రన్నింగ్, ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్, కబడ్డీ బాల, బాలికల క్రీడల ముగింపు కార్యక్రమం ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ ఆరుట్ల సుశీలాదేవి, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరుట్ల కుటుంబం కమలాదేవి, రామచంద్రారెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారన్నారు. స్ఫూర్తిని మర్చిపోకుండా క్రీడలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కుటుంబానికి ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దంపతులను పూర్తిగా తీసుకొని అభివృద్ధి విజయం కొరకు కృషి చేయాలన్నారు. రామచంద్రారెడ్డి, సుశీల ఒకవైపు పెన్నుమరోవైపు గన్ను ధరించి ఉద్యమించిన ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఉద్యమించారని కొనియాడారు. మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజా ఉద్యమం చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులుగా ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నియోజకవర్గస్థాయిలో నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ సుశీల దేవిని, సభ్యులు శ్రీకాంత్, అభినవ్‌లను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ నేటి యువత ఆరుట్ల దంపతులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈప్రాంత అభివృద్ధికి రాజకీయాలను పక్కనపెట్టి పాటుపడాలని కోరారు. సభావేదికపై క్రీడల నిర్వాహకులు ఆరుట్ల సుశీలాదేవి, శ్రీకాంత్, అభినవ్, మాధవిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. సభ అధ్యక్షత దాసరి మంజుల వ్యవహరించారు. వ్యాఖ్యాతగా పోరెడ్డి రంగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ చైర్మెన్ సంజీవరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ కె.లక్ష్మీ, న్యాయమ ఉపాధ్యాయులు పూల నాగయ్య, గడసంతుల మధుసూదన్, మాదాని జోసెఫ్,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వరినాట్లకు దూసుకెళ్తున్న ఒరిస్సా యువకులు

- ఊపందుకున్న యాసంగి సీజన్

నవతెలంగాణ-బొమ్మలరామారం

యాదాద్రి భువనగిరి జిల్లాలో వ్యవసాయ పనులలో రైతులు బిజీబిజీగా అయ్యారు. యాసంగి సీజన్ వ్యవసాయ పనుల్లో ఊపందుకున్న సరికి అసలు తీరిక ఉండడం లేదు. పొద్దుతో కూలీలు పోట పోటీ పడుతున్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాలలో రైతులు వరినాట్లు వేయడానికి సిద్ధమయ్యారు. ప్రతి ఒక్కరూ పొలం పనుల్లో నిమగ్నం కావడం వల్ల కూలీల డిమాండ్ విపరీతంగా పెరిగి పోయింది. ఈ క్రమంలోనే, బొమ్మలరామారం మండలంలోని పకీర్‌గూడెం గ్రామంలో రైతు పొలం వద్ద ఒరిస్సా యువకులు అతి తక్కువధరకే వరి నాట్లు వేయడంతో వీరికి భారీగా డిమాండ్ పెరిగిపోయింది. సాధారణంగా వరినాట్లు వేయడానికి మహిళలు ఒక ఎకరానికి రూ.6500 నుండి రూ.7500 వరకు రైతుల నుంచి వసూలు చేసేవారు. ఈ క్రమంలోనే ఎక్కువ పొలం ఉన్న వారికి అధిక మొత్తంలో పెట్టుబడి అయ్యేది. అయితే ఒరిస్సా యువకులు ఒక ఎకరానికి రూ.5000 మాత్రమే తీసుకోవడంతో రైతులకు తక్కువ ఖర్చవుతుంది. ఈ క్రమంలోనే ఈ ఒరిస్సా యువకులకు పెద్దఎత్తున డిమాండ్ పెరిగిపోయింది. ఈ యువకులు 20 మంది చొప్పున ఒక గ్రూపుగా ఏర్పడ్డారు. వీరు ఒక్కో రైతు వద్ద ఎన్ని ఎకరాల పొలం ఉంటే అంత పని కుదుర్చుకుని ఆ పొలం పని పూర్తయ్యే వరకు ఇతరులకు వెళ్లరు. వీరు ఈ పనులు మొత్తం పూర్తయ్యేవరకు అక్కడే ఎక్కడో ఒక చిన్నపాటి గుడిసె వేసుకొని నివసిస్తుంటారు. రైతులు కూడా తక్కువ ధరకే వరినాట్లు వేయడంతో చాలామంది రైతులు ఒరిస్సా యువకుల చేత వరినాట్లు వేయించ డానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే కొందరు రైతులు మాట్లాడుతూ ఒరిస్సా కూలీల వల్ల తమకు ఎంతో డబ్బులు ఆదా అయ్యాయని, నాట్లు కూడా ఎంతో చక్కగా వేస్తున్నారని ఈ సందర్భంగా 'నవతెలంగాణ'తో తెలిపారు.



సంక్రాంతి నుండి రైతు భరోసా ప్రారంభం



- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సంక్రాంతి పండుగ నుండి రైతు భరోసా ప్రారంభమవుతుందని, అందుకు ప్రభుత్వం ప్రతిణాళిక సిద్ధం చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలంలో కొలనుపాక సమీపంలోని బైరాంనగరం వాగులో చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం, మూడు కోట్లా 46 లక్షలా 60వేల రూపాయల నిధులతో బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. కొలనుపాక గ్రామంలో ఉపాధిహామీ చట్టం కింద రూ.15 లక్షల నిధులతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు పట్టణంలో రూ.50లక్షల నిధులతో మహిళాశక్తి భవనంతో పాటు ఇందిరమ్మ డెమో ఇండ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. గుండ్లగూడెం గ్రామంలో రూ.5లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణం కోసం, శారాజీపేట గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో ఈ చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం జరుగుతుందని,ఈ చెక్ డ్యామ్ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గంధమల్ల రిజర్వాయర్ నుండి మరోసారి రైతులకోసం నీటిని విడుదల చేస్తామన్నారు. సంక్రాంతి పండుగ నుంచి రైతులకు రైతుభరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవసరమయ్యే లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి, డి.గోపాల్, ఎంపీడీవో సత్య ఆంజనేయప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవ్య, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ,మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా నీలం పద్మా వెంకటస్వామి, కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, దూడల రమేష్, మార్కెట్ డైరెక్టర్ మైసయ్య, మామిడాల అశోక్, తుంగకుమార్,గాదె సోమిరెడ్డి, విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



చేనేత రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చేనేత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరలు ఉత్పత్తిదారుల సంఘం.47వ వార్షికోత్సవ మహాసభ బుధవారం గండి చెరువు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చేనేతవస్త్రాలకు మంచి గుర్తింపు లభించిందన్నారు. కార్మికుల కళానైపుణ్యం ఎంతో గొప్పదని కొనియాడారు. చేనేత కార్మికులకు పథకాలు ఇన్సూరెన్స్ సబ్సిడీ అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టూరిజం కార్పొరేషన్ నుండి నిధులు తీసుకొచ్చి టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రూ. 12 కోట్లతో.పోచంపల్లి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. రూ. 20 కోట్లతో జలాల్‌పురం చెరువు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మితడక వెంకటేశం, బడుగు దానయ్యటైఅండై అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముస్కూరి నర్సింహ, గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు,ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాల రామ్ నర్సింహ, సహాయకార్యదర్శులు గంజి బాలరాజు, వనందశరథ, సీతాసుధాకర్, కోశాధికారి మంగళపల్లి రమేష్, కార్యవర్గ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం నిధుల నుంచి వేతనం మంజూరుపై పునరాలోచన చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



రాష్ట్ర ప్రభుత్వం తరపున కాంట్రాక్ట్ ప్రాతిపదికన టీటీడీ ఆఫీసర్ ఆన్‌స్పెషల్ డ్యూటీ (లైజన్ ఆఫర్)గా నియమించిన సి. గణేష్‌కుమార్‌కు ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన నిధుల వేతనం ఇవ్వడం పట్ల పునరాలోచన చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యకుడు కర్రె వెంకటయ్య కోరారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, బొగ్గులకుంటలోని కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్‌లను వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీలైజన్ ఆఫీసర్‌కు రెండేండ్ల వరకు ప్రతినెలా రూ.లక్ష ఇవ్వాలని లేఖ నెం: ఎ2/3132/2014 గతేడాది డిసెంబర్ 19న ఆర్డర్ వచ్చిందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానంనుండి జీతం ఇవ్వాలని దేవాదాయ శాఖ కమీషనర్ నుండి ఇచ్చిన ఆర్డర్ కాపీని వెంటనే ఉపసహరించుకోవాలన్నారు. అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఉన్న అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టకుండా ఇటువంటి చర్యలకు పాల్పడడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్‌గౌడ్,చొల్లేరు మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి,బీసీ విభాగం మండల అధ్యక్షుడు కవిడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయంఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కేంద్ర ప్రభుత్వ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద పలు స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ చైర్మెన్ కిషోర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడున్నర నెలల కాల వ్యవధితో బేసిక్ కంప్యూటర్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్‌కు ఇంటర్మీడియట్ పాస్, మూడున్నర నెలలన్నారు. అకౌంట్స్ అసిస్టెంట్ కోర్సుకు బీ.కాం పాస్ మూడున్నర నెలలు,కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ కోర్సుకు ఇంటర్మీడియట్ పాస్ మూడున్నర నెలలు ఆటోమొబైల్ టు వీలర్ సర్వీసింగ్‌కు పదవ తరగతి పాసై ఉండాలన్నారు. నాలుగు నెలల కాలవ్యవధి సెల్‌ఫోన్.అండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ పదవ తరగతి పాస్ . ఐదు నెలలు ఎలక్ట్రీషన్ డెమోస్టిక్.కోర్సుకు ఐటిఐ లేదా పదో తరగతి పాస్ ఐటిఐ ఉన్న వారికి ప్రాధాన్యత కల్పించబడుతుందనారు. నాలుగు నెలల వ్యవధిగల సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ అండ్ సర్వీస్ కోర్సు కు పదవ తరగతి పాస్ లేదా ఐటీఐ కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు . అభ్యర్థులు 18 నుండి 30ఏండ్లు కలిగి ఉండాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనంతో కూడిన వసతి.కల్పిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు తప్పనిసరిగా ఉద్యోగం కల్పిస్తామన్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో జనవరి 16 గురువారం నేరుగా హాజరు కావాలన్నారు. వివరాలకు 913390 8000 లేదా 9133908111కి సంప్రదించాలని తెలిపారు.

జూనియర్ కళాశాలలో తనిఖీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి సి.రమణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. రికార్డులను పరిశీలించారు. విద్యా బోధనపై విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ప్రయివేట్ కళాశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంతంగా చదువుకోవడానికి మంచి వాతావరణం కల్పించాలని సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ మాతేశ్వరి, అధ్యాపకులు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



టీఎస్‌యూటీఎఫ్ -2025 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని బుధవారం ఇన్‌చార్జి ఎంఈఓ గోలి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు గోపి ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, జిల్లా ఆడేటి కమిటీ సభ్యులు మునగాల రామకృష్ణారెడ్డి, టీడబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ జె.భిక్షమయ్య, ఆ సంఘం నాయకులు ఎన్. లింగస్వామి,భిక్షంరెడ్డి, మల్లారెడ్డి,బాలగోనియాదయ్య,ఎమ్మార్సీ సిబ్బంది ఎస్.శ్రవన్,పి. నర్సింహ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



రైతులకు రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు విమర్శించారు. బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) గుర్రంబావి శాఖ సమావేశంలో ఆయన మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలను ఇచ్చి ఏడాదవుతున్నా అమలు చేయ లేదన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు రైతుభరోసా కింద ఎకరాకు రూ.15వేలిస్తామని చెప్పి ప్రస్తుతం రూ.12వేలిస్తామనడం అన్యాయమన్నారు. రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేసి రైతు భరోసాను రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సామజంగారెడ్డి, శాఖ సభ్యులు దయాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, సత్తిరెడ్డి, సుధాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెంలో మర్రు జగదీశ్వర్‌రావు స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. 30 ఏండ్లు గణిత ఉపాధ్యాయునిగా పని చేసి ఎందరో విద్యార్థులను ఉన్నతస్థాయికి తీర్చి దిద్దారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, గెజిటెడ్ హెచ్ఎం శ్రీనివాసరెడ్డి ,శ్రీనివాస్, యాద గిరిరెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, నర్సింగరావు, ఉపాధ్యాయులు శెట్టి శ్రీనివాస్, జంగయ్య, శ్రీనివాస్,బత్తుల దశరథ, టి.భిక్షపతి పాఠశాల ఉపాధ్యాయులు శంకర్,నగేష్,కె. రామలింగయ్య, కె.శ్వేత, పి.విజయ్, ప్రతాప్,నర్సిరెడ్డి, కె.వేణుగోపాల్,కవిత, లింగస్వామి,ఏపీసీ చైర్మెన్ అనిత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

తిమ్మాయిపాలెంలో 13 నుండి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు 13వ తేదీ సోమవారం నుండి 16వ తేదీ గురువారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.20వేలు, రెండవ బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేలు ఇవ్వనున్నట్టు యూత్ కాంగ్రెస్ నాయకుడు దేపావత్ శివాజీ నాయక్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తేవడంలో ఈ పోటీలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు.

అకాడమిక్ టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు సత్కారం

నవతెలంగాణ-రామన్నపేట



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎంఎల్‌టీ, ఈటీ, ఎంటీ, సిఎస్, సీజీటీ , ఈ అండ్ సిటీ విభాగాలలో అకాడమిక్ టాపర్‌గా నిలిచిన విద్యార్థులను బుధవారం ఆ కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ, ఎస్‌టీఓ పురుషోత్తంరెడ్డి ఘనంగా సత్కరించి, బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే విజ్ఞానం వస్తుందని, చదవడం ద్వారానే సామాజిక స్పృహ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసూనాదేవి, పున్నారావు, మాలె వెంకట్‌రెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, కిరణ్, నర్సింహారావు, అశోక్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్‌రావు, నిర్మల, కవిత, కరుణ, ఉమారాణి, నాగమణి, పరుశరాం, సుధాకర్‌రెడ్డి, శ్రవణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



రాచకొండలను మింగుతున్న...
భూ మాఫియా!

- బ్లాస్టింగ్‌లతో ప్రకృతి అందాలు ధ్వంసం
- దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వ భూమి
- పట్టించుకోని అధికారులు

రాచకొండగుట్టల్లో భూ బకాసురులు

కొండలను,ప్రభుత్వ భూములను అమాంతంగా మింగేస్తున్నారు.బ్లాస్టింగ్‌లు, కూల్చివేతలతో గుట్టలు ధ్వంసం చేస్తూ ప్రకృతిఅందాలను ధ్వంసం చేస్తున్న పట్టించుకునే దిక్కులేదని స్థానికులు, గిరిజనులు, ఆరోపిస్తున్నారు.రాచకొండ ప్రకృతిని భూవ్యాపారులు ధ్వంసం చేస్తున్నా మైనింగ్, రెవెన్యూ,అటవీ,పర్యావరణ శాఖలకు చెందిన అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు.భూమాఫియాలు అధికారులు,అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలతో ప్రజలకు చెందాల్సి ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని జిల్లా కలెక్టర్,ఆర్డీవో,తహసీల్దార్లకు ఫిర్యాదు చేసినా కనీసం ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించిన పాపాన పోవడం లేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

.రాచకొండ గుట్టలు 14,321 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి.ఇందులో 9,418.19 ఎకరాల్లో అటవీ భూములు,2,217.20 ఎకరాల్లో పట్టా భూములు,2,063 ఎకరాల్లో లావుని పట్టాభూములు,622 ఎకరాల్లో సీలింగ్ భూములు 2007లో హైదరాబాదుకు చెందిన ఓసియన్ ప్రెస్టేజ్ యజమాని 925 ఎకరాలు పట్టా భూములను రైతుల వద్ద సర్వే నెం.5 నుండి84 లలో నుంచి కొనుగోలు చేసి ఇండ్లస్థలాల కోసం వ్యవసాయ తర భూమిగా మార్చి లేఅవుట్ చేశారు.10 శాతం గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన భూమి కింద 90



కేటాయించబడిన 90 ఎకరాల భూమి దుర్వినియోగంపై అధికారులు సమగ్రవిచారణ చేపట్టి ప్రభుత్వానికే చెందేటట్టు కోరుతున్నారు.



ఎకరాల భూమిని ప్రభుత్వ అవసరాల కోసం గ్రామపంచాయతీకి కేటాయిస్తున్నట్లు లేఅవుట్‌లో చూపించారు.గ్రామ పంచాయతీకి కేటాయించిన10 శాతం భూమిని రిజిస్ట్రేషన్ చేయలేదు.2017లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన భూప్రక్షాళన వల్ల ఓసియన్ ప్రెస్టేజ్ యజమాని పేరును 1బీ రావడంతో గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని భూ వ్యాపారులకు అమ్ముతున్నట్లు గిరిజనుల ఆరోపిస్తున్నారు.అందులో భాగంగానే గ్రామపంచాయతీకి కేటాయించిన సర్వే నెం.24,27 లో కేటాయించి 4.20 ఎకరాల గ్రామపంచాయతీంచిన భూమిని గోమాతయాలు తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి కబ్జాలు పెడుతున్నట్లు గిరిజనులు, రైతులు ,స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు రాచకొండలో గ్రామపంచాయతీకి

దుర్వినియోగమవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి

మునగాల రాజశేఖర్‌రెడ్డి- రైతు



రాచకొండలో దుర్వినియోగం అవుతున్నా రూ.కోట్ల విలువ గల ప్రభుత్వ భూమిని కాపాడాలి.కొంతమంది భూవ్యాపారులు ప్రజలకు, ప్రభుత్వానికి చెందాల్సిన భూములను అక్రమ పద్ధతుల ద్వారా కాజేస్తున్నారు.అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.వెంచర్ నిర్వాహకులు గ్రామపంచాయతీకి కేటాయించిన భూమిని రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. దుర్వినియోగమైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలి.

చట్టపరమైన చర్యలు తప్పవు

ఎంపీడీవో- కే.ప్రమోద్‌కుమార్



రాచకొండలోని ఓసిన్ ప్రెస్టేజ్‌పార్కు వారు చేసిన లేఅవుట్‌లో గ్రామపంచాయతీకి కేటాయించిన భూమిని కొంతమంది ఆక్రమణదారులు తప్పుడుపత్రాలు సృష్టించి దుర్వినియోగం చేస్తున్నట్లు తనకు రాతపూర్వకంగా ఫిర్యాదులొచ్చాయి. సమగ్రవిచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి చెందేలా చూస్తా.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్ /సూర్యాపేటకలెక్టరేట్/నల్లగొండప్రాంతీయ ప్రతినిధి



స్వయం సహాయకసంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మహిళా సాధికారత లో భాగంగా ప్రజా ప్రభుత్వం విధా నపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్‌లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాదాద్రిభువనగిరి కలెక్టర్ హనుమంతరావు మాట్లడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారంతో దేవాలయ, ప్రభుత్వ భూములలో సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు, కరెంట్ ఉత్పత్తి చేయుటకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ పరిదిలోని బీజులాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం భూమి సర్వే నెం 452, 453 లలోని ఎకరాలు 15.33 గుంటల స్థలం సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేయుటకు స్థలం పరిశీలించి ఎంపిక చేశామని కలెక్టర్ వివరించారు..మిగతా ప్రక్రియ కూడా వేగవంతం అయ్యేలా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ, సుధీర్ ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, శ్రీనివాస్ చారి డీఈ ఎలక్ట్రిసిటీ, శ్రీనివాస్ అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్ : కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 04 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 150 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ వివి అప్పారావు, డీయఫ్ఓ సతీష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ ఫ్రాంక్లిన్, డిటిడిఓ శంకర్, ఎఓ సుదర్శన్ రేడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నల్లగొండప్రాంతీయ ప్రతినిధి : ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నల్లగొండ జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, రెడ్‌కో జిల్లా మేనేజర్ ఎం.పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు కమిషనర్లను నియామకం చేయాలి

- ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న సమాచార హక్కు కమిషనర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి జవాబు దారీతనం, పారదర్శకత కోరుకునే పౌరులకు బ్రహ్మాస్త్రమైన సమాచార హక్కు చట్టం తెలంగాణలో పత్తా లేకుండా పోయిందన్నారు. చిన్నపాటి సమాచారానికి నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని విమర్శించారు. 2005 సంవత్సరంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ హయాంలో వచ్చిన ఈ చట్టంపై గొప్పలు చెప్పే రాష్ట్ర పాలకులు అమలులో మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నా రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్ రెండేండ్లుగా ఏర్పాటు కాలేదంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చన్నారు. కమిషన్ ఏర్పాటు, నియామకాలను ప్రస్తుత, గత ప్రభుత్వాలు సరిగ్గా పట్టించుకోకపోవడంతో కార్యాలయాలలో లక్షల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమాచార హక్కు చట్టం ఉద్దేశ్యం కూడా నెరవేరడం లేదని తెలిపారు. కమిషనర్ల నియామకం కోసం రెండేండ్లలో రెండుసార్లు నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు కమిషన్ ఏర్పాటు చేయలేదన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే సమాచారహక్కు చట్టాన్ని రాష్ట్రంలో పక్కాగా అమలు చేస్తామని అప్పట్లో ప్రకటించి, సంవత్సరమైనా ఆయన పట్టించుకోకపోవడం బాధాకరమని, కమిషనర్లను నియమించాలని కోరారు. రాజకీయ జోక్యం లేకుండా నియామకాలు జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి అప్పట్లో అధికారులను ఆదేశించారన్నారు. ఆ దిశగా కసరత్తు చేసిన అధికారులు ఓ జాబితాను సిద్ధం చేసి ఇంటెలిజెన్స్ విచారణ కూడా చేపట్టారని, కానీ, నియామక ప్రక్రియ పూర్తి కాలేదన్నారు.సమాచార కమిషన్ నియామకాల అంశంపై సుప్రీంకోర్టు మంగళవారం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.5వేలకు పెంచాలి

- ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-రామన్నపేట



కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ.5వేలకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నాయకులు బల్గురి అంజయ్య అధ్యక్షతన చలో ఢిల్లీ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.వికలాంగుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం చేస్తున్నామని, ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ-వికలాంగుల మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో 2011నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం రూ. 300 మాత్రమే చెల్లిస్తుందన్నారు. నిత్యావసర సరకుల ధరలు 300 రెట్లు పెరిగిన, కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పతకాన్ని వికలాంగులందరికి వర్తింప చేయాలన్నారు. రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్డీ జిల్లా ఉపాధ్యక్షులు బల్గూరి ఆంజనేయులు, మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపధ్యక్షులు నాగు నర్సింహ, పున్న శ్రీధర్, నోములరవివర్మ, కస్తూరి చంద్రశేఖర్, నోముల నర్సింహ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిఒక్కరూ అవగాహనతో ఉండాల్సిన అవసరం ఉందని గుట్ట ట్రాఫిక్ ఎస్ఐ రాజు తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మేడం అధ్యక్షతన అసహెల్ ట్రాఫిక్ నియమాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ట్రాఫిక్ నియమాలపై మంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ నడవాలన్నారు.విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంబాబు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు, కళాశాల అధ్యాపక బృందం,ఇతర నాన్‌టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

వేములకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఆయన రికార్డులు పరిశీ లించారు. రోగులకు వైద్యసేవలు ఎలా అందు తున్నాయని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల వ్యాధులకు సరిపడా మందులు నిల్వా ఉండేటట్లు చూసుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసిద్, ఉమా మహేశ్వరి, సిబ్బంది ప్రవీణ్‌రెడ్డి, సత్తయ్య, రమేష్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మునుగోడు

కాంగ్రెస్ ఎన్నికల ముందు అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని అర్హత కలిగిన వారిని పర్మినెంట్ చేస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో ఆ సంఘం మండల సమన్వయ కమిటీ సమావేశం జీడిమెట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న కోటి 20 లక్షల మంది సంఘటిత అసంఘటిత,స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని, వివిధ శాఖల్లో పార్ట్ టైం ఫుల్ టైం ఎన్.ఎం.ఆర్ డైలీ వేజ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్లో అర్హత ఉన్న వాళ్లను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఏ ఒక్క రంగ కార్మికులకు వేతనాలు పెరగలేదని విమర్శించారు. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, కనీస వేతనాల సలహా మండలి లో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు,మండల నాయకులు ఎర్ర అరుణ, పగడాల సైదులు, జలంధర్ , పెద్దమ్మ, అండాలు, కమలమ్మ , వంపు యాదయ్య , సుజాత , నాగేష్, స్వరూప , లలిత , సరిత , యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం

కార్మికులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు అందించకుండా కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ విమర్శించారు. బుధవారం మండలంలోని గూడపూర్ గ్రామంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా పగడాల సైదులు , గౌరవ సలహాదారులు గాదర్శనం వేణు , ఉపాధ్యక్షులుగా పొట్ట లచ్చయ్య , నడిపెల్లి హరికృష్ణ , ప్రధాన కార్యదర్శిగా జిల్లా సాగర్ , సహాయ కార్యదర్శిగా అక్కెనపల్లి శంకర్ , నరసింహ చారి , కోశాధికారిగా రొమ్ముల మహేష్ , దర్శనం ప్రసాద్‌ను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు , పగడాల కాంతయ్య , జీడిమడ్ల సైదులు తదితరులు ఉన్నారు.

చేనేత క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



చేనేత వృత్తులు ప్రతిబింబించే విధంగా అందమైన మల్టీకలర్లో చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమని చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ అన్నారు. బుధవారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం ముద్రించిన క్యాలెండర్ ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తో కలిసి చేనేత జౌళి శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తులు ప్రతిబింబించే విధంగా మగ్గం, సాంచ, ఆసు ,పంటే, రాట్నం, లడీలు, తదితర చిత్రాలు, ఆ సంఘం చేసిన పోరాటాల చిత్రాలను ముద్రించి నేటి తరానికి అందించారన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని రుణాలు మాఫీ చేయాలని అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిందని చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. అప్పుల బాధతో చేనేత పవర్ లూమ్ కార్మికులు సంవత్సర కాలంలోనే 27 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు . ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చేనేత బీమా, చేనేత మిత్ర, త్రిఫ్ట్ పండు, బట్టల కొనుగోలు తదితర పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జోలి శాఖ డిఓ ప్రసాద్ ఎడిఓ గోపాల్ చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘాల నాయకులు గంజి నాగరాజు ఏల శ్రీనివాస్ గడ్డం దశరథ, కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మండలస్థాయి క్రికెట్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ స్పాన్సర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహా,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరిసతీష్, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్‌చందర్‌రెడ్డి, వాంకొడుతు బుజ్జి, మాజీ జెడ్పీటీసీ వీరమళ్ళ భానుమతి వెంకటేష్‌గౌడ్, కారంతోతు భిక్షపతినాయక్, నోముల మాధవరెడ్డి, మన్నే నర్సిరెడ్డి, మునగాల రమణ రెడ్డి, దోనూరి జైపాల్ రెడ్డి, రాచకొండ రమేష్‌బాబు, కోన్ రెడ్డి నర్సింహా, బానోతు కిషన్, ఉప్పల కృష్ణ, ముద్దంగుల శ్రీను, జక్కిడి చంద్రారెడ్డి, ఎస్‌కె.షబ్బీర్ అలీ, వెనుముల శంకర్‌రెడ్డి, గుత్తా శేఖర్‌రెడ్డి,చుక్క స్వామి, జక్కలి విక్రమ్,నాతి లక్ష్మణ్, పానుగోతు బాలు నాయక్, కారంతోతు రమేష్, చిలివేరు అంజయ్య, ఎస్ఎన్‌పీఎల్ వ్యవస్థాపకఅధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఆర్గనైజర్స్ కొండ శ్రీకాంత్‌గౌడ్, వీడేం సాయికుమార్, మిర్యాల శ్రీహరి, పల్లెఆనంద్, పెద్దగోనిరాజు,కొండ నవీన్,రాసమల్ల సంపత్, శికిలంమెట్ల శివ, కొప్పు రామకృష్ణ,ఈసం బన్నీ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల డెమోకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల డెమోను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఆది మహావిష్ణువు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి బుధవారం పరిశీలించారు.శనివారం జరిగే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఏసీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ గౌడ్ ఉత్సా కమిటీ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు,సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో మహిళల భద్రత, సైబర్ క్రైమ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 100కు ఫోన్ చేసి పోలీసుల, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మురారి సైదులు, బుచ్చిరాములు పాల్గొన్నారు.

25 నుండి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి28 వరకు జరిగేసిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపు నిచ్చారు. బుధవారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశానికి ఆ పార్టీ నాయకులు ఈరటి వెంకటయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందే విధంగా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నేర్మట గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ్ డిమాండ్ చేశారు. నేర్మట నుండి చుట్టుపక్కల ప్రాంతాలైన పుల్లెంల,శేరిగూడెం, గొల్లగూడెం, బంగారుగడ్డ, లెంకలపల్లి గ్రామాలకు లింకు రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఈ లింకు రోడ్లకు నిధులు మంజూరుచేసి ఈ రోడ్లు బాగు చేయాలనిఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇబ్రహీంపట్నం నుండి ఈ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా దేవరకొండ నుండినాంపల్లి, తిమ్మారెడ్డిగూడెం,ధోని పాముల, నేర్మట, కొండాపురం,చోల్లేడు, మునుగోడు, చిట్యాల, యాదగిరిగుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ గ్రామంలోప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మించాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నమోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) అనుబంధ సంఘాలలోచేరాలనిఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 22న నేర్మట సీపీఐ(ఎం)జెండా ఆవిష్కరణ ఉంటుందని, ఈ జెండా ఆవిష్కరణకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణకు, మండల కమిటీ సభ్యులు,పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, చుట్టుపక్కల ప్రాంతాలప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలనిఆయన కోరారు.ఈ కార్య క్రమంలో ఆ పార్టీచండూరు మండల కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయ, సీనియర్ నాయకులుచిట్టిమల్ల లింగయ్య, అంతిరెడ్డి, ఈరటి వెంకటయ్య,గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి, లక్ష్మమ్మ, కొత్తపల్లి లక్ష్మమ్మ పర్వతాలు, జహంగీర్, నారపాక శంకర్, నారపాక నరసింహ, వెంకన్న, యాదయ్య, ఈరగట్ల నరసింహ, లింగమ్మ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రామారావు జీవితం నేటి తరానికి ఆదర్శం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు బహుదొడ్డి రామారావు జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో రామారావు 21వ వర్ధంతి సభను పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిదశలో తన చదువుకు స్వస్తిచెప్పి విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడైయ్యారని చెప్పారు. ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని కొనియాడారు. కొక్కిరేణి గ్రామ అభివృద్ధిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. అలాంటి మహానుభావుడు ఆశయ సాధన కోసం మనమందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రామా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు మిట్టకడుపుల ముత్యా లు,వట్టేపు సైదులు, సింగిల్ విండో చైర్మన్ చందా చంద్రయ్య,మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య గ్రామ మాజీ సర్పంచ్ రావుల పెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రా వులపెంట బ్రహ్మం, నాయకులు నిడిగొండ శంబయ్య, ములకలపల్లి సైదులు, ఇంటూరు హుస్సేన్, మామిడి గురుమూర్తి, ములకల పల్లి నాగరాజు, డివైఎఫ్ఐ నాయ కులు ఒట్టేపు చిన్న సైదులు పాల్గొన్నారు.

ఆశాలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రభుత్వం వివిధ సర్వేలు చేయించిన సందర్భంలో ఆశాలకు ఇస్తామన్న డబ్బులు వెంటనే ఇవ్వాలని సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సూపరిండెంట్ గోవిందు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లెప్రసీ పల్స్ పోలియో సర్వేలు ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ ఎగ్జామ్స్ సెంటర్ల దగ్గర డ్యూటీలకు డబ్బులు ఇస్తామని పనిచేయించుకొని ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశలను భయభ్రాంతులకు గురిచేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, నాయకులు అవుట రవీందర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎడవెల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ, ఎర్ర సౌజన్య పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కార్యదర్శికి వినతి

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కల్వలపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ లో చెత్తను పోయకుండా నల్ల చెరువులో చెత్తను పోయడం ఏంటని ప్రశ్నించారు..? నల్ల చెరువులో చెత్త పోయకుండా చూడాలని కార్యదర్శికి సూచించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య,అంతర్గత సీసీ రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. మురికి కాలువల నిర్మాణం లేకపోవడంతో వీధుల వెంటే నీరు ప్రవహి స్తుండడంతో దోమలు, ఈగలు వాలి గ్రామంలోని ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారన్నారు. ప్రమాదకరంగా ఇండ్ల మీదుగా ఉన్న 11 కెవి లైన్లను మార్చాలని డిమాండ్ చేశారు.కల్వలపల్లి గ్రామం నుండి గూడపూర్ వరకు బిటి రోడ్డు ,అప్పాజీపేట నుండి, కల్వలపల్లికి, కొత్తగూడెం నుండి కల్వలపల్లి వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేసేందుకు నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి వంటేపాక అయోధ్యమండల నాయ కులు శివర్ల వీరమళ్ళు, అమరేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చాలి

- లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మార్చిలో జరగనున్న నల్లగొండ, ఖమ్మ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటికే ప్రకటించిన పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి, యూటీఎఫ్ నుంచి నర్సిరెడ్డి, టీపీఆర్టీయూ నుంచి హర్షవర్ధన్‌రెడ్డిల అభ్యర్థిత్వాలను మార్చాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడం తగదన్నారు. అసమానతల లేని సమాజం కోసం పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరమన్నారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఉండగా అగ్రవర్ణాల వారికి టికెట్ కేటాయిం చడమేంటన్నారు. ఇప్పటికైనా ఆయా సంఘాల వారు బీసీ అభ్యర్థిని పోటీల్లో నిలిపాలన్నారు. కార్యక్రమంలో సంఘ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాడవ్, ఊరిబండి శ్రీనివాస్, దొనేటి శేఖర్, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండటౌన్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాల విధులకు హాజరు కాకుండా బయట సొంత పనులు చూసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నవారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని యూఎఫ్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సొభాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలకు వేలు జీతాలు తీసుకుంటూ కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రాకుండా బయట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని దీంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుం పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడి ందన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని విద్యార్థులు ఉన్నచోట ఉపాధ్యాయులు సరిగా లేరని అలాంటి చోట ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు ఆడపు వీరేందర్, నితిన్ నాయక్, పాండు నాయక్ తదితరులు ఉన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఘనంగా ఏర్పాట్లు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ భాస్కరరావు బుధవారం తెలిపారు వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం 5:30 గంటలకే స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా గరుడ వాహనంపై వేంచేసి భక్తులందరికీ దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. భక్తులు, స్థానికులు నిర్దేశిత సమయానికి ముందస్తుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

ఏకాదశి రోజు దర్శన వేళలో మార్పులు

ముక్కోటి ఏకాదశి రోజున యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దర్శనవేళలో మార్పులు చేశామని ఈవో తెలిపారు. ఉదయం రెండు గంటలకే ఆరోజు ఆలయం తెరిచి ఐదున్నర గంటల నుండి ఆరున్నర గంటల వరకు ఉత్తరద్వార దర్శనం ఉంటుందన్నారు.10వ తేదీ 15వ తేదీ వరకు భక్తులు జరిపించే సుదర్శన నరసింహం,నిత్యా శాశ్వత కల్యాణాలు, నిత్య శాశ్వత బ్రహ్మోత్సవాలు సేవలు రద్దు చేశామని పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆ ఒక్కరోజు లక్ష పుష్పార్చన అర్జిత నిజాభిషేకం సహస్రనామార్చన రద్దు చేశామన్నారు. ఆలయంలో ఆరు రోజులపాటు అధ్యయనోత్సవాలు కూడా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

వయోవృద్ధుల ఆశ్రమం, బాలల సదనం పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

హోమ్స్ పటిష్ట నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల కోసం తగు సూచనలు చేసి జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన బాలలకు స్నేహ పూర్వకంగా అందించాల్సిన న్యాయ సేవల పథకం లను న్యాయ సేవా సంస్థ జిల్లా కార్యదర్శి బి మాధవి లత వివరించారు. బుధవారం జిల్లాలోని భువనగిరి మండలంలో చీమలకొండూరు లోని షిర్డీ సాయి వయోవృద్ధుల ఆశ్రమం, బొమ్మలరామారం లోని గ్రేట్ ఇండియా కమిషన్ బాలల, బాలికల సంరక్షణ కేంద్రం , తుర్కపల్లి లోని ఆధరణ బాలల సంరక్షణ కేంద్రం సందర్శించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్, హెూమ్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

గుట్ట సబ్‌రిజిస్ట్రార్ గోపినాయక్ సస్పెన్షన్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ పి.గోపినాయక్ పలు అక్రమాలకు పాల్పడడంతో సస్పెన్షన్ చేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి తెలిపారు.బుధవారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కొలనుపాక భూముల్లో అక్రమాలు జరిగినట్లు రుజువైందన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సస్పెన్షన్ విధించినట్లు వివరించారు.



ఆరోపణలు అవాస్తవం

- తమ భూమిని ఎవరు ఆక్రమించలేదు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కొద్ది రోజులుగా యూట్యూబ్‌లో కొన్ని వార్తాపత్రికలలో తమ రియల్ ఎస్టేట్ సంస్థపై ,బీసీ ప్రజాప్రతినిధిపై వస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని,తమను ఎవరు బెదిరించలేదని, తమ భూములను ఆక్రమించలేదని స్వయం సంస్థ ఎండి వంటల జంగయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారి చర్ల అంజన్‌ప్రసాద్ తెలిపారు.బుధవారం గుట్టలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఆలేరు మండలం కొలనుపాకలో తాము 40 ఎకరాల్లో వెంచర్ చేశామన్నారు.తమ పార్టనర్ల మధ్య చిన్న చిన్న గొడవలు మాత్రం ఉన్నాయని,వాటిని భూతద్దంలో చూపిస్తూ కొన్ని పత్రికల్లో, యూట్యూబ్ ఛానళ్లలో ప్రముఖ ప్రజా ప్రతినిధిపై ఆరోపణ చేస్తున్నారన్నారు.తమ భూమి ఎక్కడా ఆక్రమణకు గురి కాలేదన్నారు.అనవసరంగా గంధర గోళపరిచే వార్తలు ప్రచురించి తమను వ్యక్తిగతంగా ఇబ్బందులు పాలుచేయొద్దన్నారు.మళ్లీ అలాగే వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంచిని స్వీకరించి చెడును వదిలేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరి నిజ జీవితంలో జరుగుతున్న మంచి చెడులను గమనిస్తూ మంచిని స్వీకరించి చెడును వదిలేయాలని పాఠశాల కరస్పాండెంట్ ముఫ్తి అస్రార్ నోమాని బిఎ బిఎడ్ అన్నారు. జమాతె రహమాన్ దరున్ జెలుమ్ ఉర్దూ మీడియం పాఠశాలలో బుధవారం చివరి రోజు జరిగిన ఇస్లామిక్ ఎగ్జిబిషన్‌లో ఆయన మాట్లాడారు. మహ్మద్ ప్రవక్త కాలం నాటి ఆహార అలవాట్లు, వివాహం, వస్త్రాదారణ, అంత్యక్రియల్లో జరిగిన మార్పులు నేడు పెరిగిన ఆడంబరాలతో జరుగుతున్న నష్టాన్ని ఎగ్జిబిషన్లో ప్రదర్శనలో విద్యార్థులు చక్కగా వివరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహ్మద్ ప్రవక్త బోదించిన బోదనలను ఆయన జీవన విదానాన్ని కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి వీక్షకులకు వివరించారు. మూడు రోజుల పాటు జరిగిన ఇస్లామిక్ ఎగ్జిబిషన్ జిల్లాలో ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ముఫ్తి అబ్దుస్ నావి ఓసామా నోమాని, మౌలానా అబ్దుల్ వాసే సుమాయ, మౌలానా రఫీయొద్దీన్ అసాది, మౌల్వి ఫజ్లూర్ రహమాన్‌లు పాల్గొన్నారు.

తెలుగు ముల్యాంకనం ముగింపు కార్యక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, జాతీయ పరీక్షా కేంద్రం-భారత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు రోజుల తెలుగులో పరీక్ష మూల్యాంకనం ప్రశ్నాంశ పద్ధతి శిక్షణ శిబిరం ఆఫ్ లైన్ లో మూడు రోజుల కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయింది. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని తెలుగు ఉపాధ్యాయులు, వివిధ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ హాజరై మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఇప్పుడిప్పుడే అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ రాష్ట్ర, జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పరీక్షా సేవ కేంద్రం భారత్ ప్రతినిధులు డాక్టర్ ఎం నారాయణరెడ్డి, డాక్టర్ కొల్లేటి రఘుబాబు, మహాదేవ్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ మ్యాతరి ఆనంద్, డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, శ్రీమతి అనితకుమారి, గంగాధర నరసింహ, రామన్నపేట తెలుగు అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య, చేకూరి సతీష్ కుమార్, వివిధ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణం పై వినూత్న ప్రదర్శన

- ప్లకార్డు ప్రదర్శిస్తున్న ప్రకృతి ప్రేమికుడు శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



నేడు ప్రపంచంలో జరుగుతున్న అన్ని ప్రకృతి వైపరీత్యాలు అడవులను విధ్వంసం చేయడం వల్ల, కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు అభివృద్ధి పేరిట అడవులను విచక్షణ రహితంగా నరికివేయడం వల్లనేనని పట్టణంలోని నంది పాడుకు చెందిన రావుల శ్రీనివాస్ అనే ప్రకృతి ప్రేమికుడు బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో మొక్కల పెంపకం పై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 'పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. తాను ఐదు సంవత్సరాల కాలం నుంచిత తన నివాసంలో నర్సరీ ఏర్పాటు చేసి అనేక రకాల మొక్కలను పెంచు తూ పరిరక్షిస్తున్నానని తెలిపారు. ప్రకృతిని పరిరక్షించాలని ఆయన చేస్తున్న కృషిని పలు వురు అభి నందిన్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వ స్వచ్ఛంద అడవుల అభివృద్ధి కోసం నియామక ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డికి ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడా సభలో మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డిని బుధవారం ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఆరుట్ల ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీకాంత్ శాలువాతో ఘనంగా సన్మానించారు. మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ వలిగొండ రహదారి ప్రధాన కూడలిలో జరుగుతున్న అభివృద్ధి పనులులో భాగంగా వర్కట్ పల్లి తాళ్లసింగారం నేలపట్ల చిన్న కొండూరు ఉపరితల(ఓహెచ్‌బీర్)కు సరఫరా చేసే పైపులైన్ మరమత్తుల కారణంగా నీటి సరఫరాకు నేటి నుండి 09,10,11వ తేదీలలో అంతరాయం జరుగుతుందని బుధవారం మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని ఈ కింది 28 ఆవాసాలు ఆరెగూడెం, కాట్రేవు, పంతంగి, గుండ్లబావి, రెడ్డిబావి, తుంబావి, సైదాబాద్, అంకిరెడ్డిగూడెం, జిల్లెడుచెల్క, ఎస్.లింగోటం, జై కేసారం, అసోనిగూడెం, చౌటబావి గూడెం, పెద్దబావిగూడెం, నేలపట్ల,కుంట్లగూడెం, మందొల్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయచెరువు, చిన్నకొండూరు, రామసముద్రంబావి, పెద్దకొండూరు, నక్కలగూడెం, తంబల్లోనిబావి, గుడ్డోనిబావి, వెంకటబావి, మసీదుగూడెం, శేరిల్లలో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.

కొండ శ్రీనివాసరావుకు సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రపంచ టైపింగ్ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక రూప టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు కొండా శ్రీనివాసరావును వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చింతా వెంకన్న టైప్ రైటింగ్ విశిష్టత, ప్రాముఖ్యత గురించి వివరించారు. కొండా శ్రీనివాసరావు తన వృత్తిపరంగానే గాక జర్నలిస్టుగా వారు సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపిసి గుడుగుంట్ల విద్యాసాగర్, వాసవి సీనియర్ సిటిజన్ క్లబ్ కార్యదర్శి గుండా అశోక్, కంది బండ సూరయ్య, ఈగ రామమూర్తి, నవిలే పురి నరేందర్ ,రూపా టైప్ రైటింగ్ విద్యార్థులు రజియా, మౌనిక, మారి పెద్ది మహేశ్వరి పాల్గొన్నారు.

సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక

నవ తెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట పట్టణంలో జనావాసాల మధ్య ఉన్న సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తప్పుడు పద్ధతుల్లో నకిలీ సంతకాలతో ప్రజాభిప్రాయం సేకరణ సేకరించి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు తెచ్చుకున్నారని ఆరోపించారు. ఈ కంపెనీ వల్ల చుట్టూ 10 నుండి15 కిలోమీటర్లు భూమి, నీరు, గాలి కాలుష్యమై సుమారు 15 వేల జనాభా ఊపిరితిత్తులు, చర్మ, కిడ్నీ, లివర్ తదితర ప్రాణాంతక వ్యాధులతో బాధపడి కొంతమంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సువేన్ ఫార్మా కంపెనీ పైన సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ కమిటీ వేయించి విచారణ జరపాలన్నారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో సీజ్ చేసే వరకు లేదా దాన్ని అక్కడ నుంచి తరలించేవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడీఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, జయమ్మ,సంతోషి మాతా, వీరబాబు, పద్మ,ప్రవీణ్, గంగరాజు, ఏసు, శంకర్ పాల్గొన్నారు.

కేఆర్ విజ్జుకు నివాళి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



కేరళ రాష్ట్ర ఆర్టీసీ ఏఐటీయూసీ నాయకులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు కేఆర్.విజ్జు మృతి పట్ల దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వల్లంపట్ల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయిద్‌లు విజ్జు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 7వరకు హైదాబాద్‌లో అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి 2వ జాతీయ మహాసభలు జరుగుతున్న సందర్భంలో కేరళ రాష్ట్రానికి చెందిన కేఆర్.విజ్జు మహాసభలో గుండెపోటు రాగా ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో మృతిచెందాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన విజ్జు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు ఎస్కె.రహీం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పాల్వాయి సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పదవికి తుమ్మల రాజీనామా చేయాలి

నవతెలంగాణ కోదాడరూరల్

చేసిన వాగ్దానాల్ని తుంగలో తొక్కి రేవంత్ రెడ్డి రైతాంగానికి చేస్తున్న అన్యాయానికి నిరసనగా ఒక రైతుగా రేవంత్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగడం భావ్యం కాదని, తక్షణమే తన పదవికి రాజీనామా చేసి రైతాంగానికి సంఘీభావం ప్రకటించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేస్తూ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్ ప్రభుత్వంలో ఇంకా కొనసాగితే తుమ్మలకు రైతుల్లో ఉన్న గౌరవం మంట గలిసి పోవడం ఖాయమన్నారు.కనుక రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాల అమలులో రేవంత్ మాట తప్పినందుకు నిరసనగా వ్యవసాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి, రైతుల పక్షపాతిగా నిలబడితే రాష్ట్ర రైతాంగం అక్కున చేర్చుకొని అండగా నిలబడి, భవిష్యత్తులో తుమ్మల రాజకీయ ఉన్నతికి సహకరిస్తారని భరోసా ఇచ్చారు.

భక్తజన సందోహంగా శోభాయాత్ర

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం భక్తజన సందోహాల మధ్య శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రకాల ఇత్తడి వాహనాలపై దేవత మూర్తులను అమ్మవారిని అందంగా అలంకరించి పురవీధుల్లో విద్యుత్ దీపాలు కాగడాల మధ్య కన్నుల పండగ మాదిరిగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, దేవస్థానం అభివృద్ధి మండలి సభ్యులు గుండా రమేష్, నందయ్య కోట, సూర్యప్రకాష్, దామోదరాచార్యులు, భాస్కరాచార్యులు, రాఘవాచార్యులు, వంకాయల పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

- గొల్ల కురుమల యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన పెద్దగట్టు జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలని గొల్ల కురుమల యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ కోరారు. సోమవారం పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతర జరిగే కొద్ది రోజుల ముందు నిధులు మంజూరు చేయడం వలన అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపంతో ఉపయోగకరంగా ఉండడం లేదన్నారు. తక్షణమే నిధులను విడుదల చేసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, దేవాలయ పూజారులు మెత్తబోయిన లింగయ్య యాదవ్, మున్నా కిష్టయ్య యాదవ్, మెంతబోయిన పెద్ద సందయ్య యాదవ్, మెంత బోయిన చిన్న సందయ్య యాదవ్, మెంత బోయిన లింగయ్య యాదవ్, మున్నా నాగయ్య యాదవ్, మెంత బోయిన సైదులు యాదవ్, జంపాల శ్రీను గారు, సంగినేని లతన్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకాయల వీరయ్య(80) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. వీరయ్య భౌతికకాయంపై కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భౌతికకాయం సందర్శించిన వారిలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, సీపీఐ(ఎం) నాయకులు దేవరం వెంకట రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వుప్పుల జానికి రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్‌లు చింతకాయల ఉపేందర్, భీపంగు శంకర్, సింగిల్‌విండో డైరెక్టర్ వుప్పుల మట్టారెడ్డి, నాయకులు కాలె సామేలు, పిట్టల శీను, చింతకాయల నాగరాజు ఉన్నారు.

నిరుపేదకు నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ- సూర్యాపేట

వయోభారంతో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పట్టణానికి చెందిన నిరుపేద ఆర్య వైశ్యుడు రాజయ్యకు వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు అందజేసి మాట్లాడారు. అమెరికాలో నివాసం ఉంటున్న హైదరాబాద్‌కు చెందిన వజ్జల తేజ పుట్టినరోజు సందర్భంగా తండ్రి స్వయం ప్రకాష్, తల్లి అమర జ్యోతిల సహకారంతో నిత్యావసర సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ 104 ఏ క్యాబినెట్ సెక్రెటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరి,డిస్ట్రిక్ ఇంచార్జ్ బిక్కు మల్ల నాగేశ్వరరావు, జెసి చల్లా లక్ష్మయ్య,వాసవి క్లబ్ సెక్రటరీ ఓరుగంటి సంతోష్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక కోర్టు చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలన్నారు. ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని పేర్కొన్నారు.

ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మునగాల

రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు వాహన దారులు జాగ్రత్తలు పాటించాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం గణపవరం క్రాస్ రోడ్డు అండర్ పాస్ వద్ద రోడ్డు భద్రత వారోత్సవా లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం అత్యంత ప్రమాదకరమన్నారు. వాహనాలు జాగ్రత్తగా నడిపి క్షే మం గా ఇల్లు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దారు వలిగొండ ఆంజనేయులు, ఎంపి డిఓ రమేష్ దీన్ దయాళ్,సిపిఎం నాయకులు దేవరం వెంకట రెడ్డి, కాంగ్రెసు నాయకులు గంధం సై దులు,పోలీసు సిబ్బంది, ఆటో డ్రై వర్లు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-మునగాల

మండలంలో గంజాయి నిర్మూలన కోసం కృషి చేస్తున్న మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్‌ను బుధవారం కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఇటీవలి కాలంలో ఒరిస్సాకు చెందిన గంజాయి ముఠాను పట్టుకొని రిమాండ్ చేయడం అభినందనీయ మన్నారు. ఎస్ఐని సన్మానించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షు లు కొప్పుల జైపాల్‌రెడ్డి, కోదాడ ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మెన్ పందిరి నాగిరెడ్డి, పార్టీ నాయకులు గంధం సైదులు, ఎస్ఎస్ రావు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ ఎస్.శ్రీనివాసరావు

నవతెలంగాణ-నేరేడుచర్ల



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ యస్ శ్రీనివాసరావు అన్నారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం నేరేడుచర్ల గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు, సైబర్ అవగాహన దివస్ సందర్భంగా సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ అరెస్టు పైన అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్‌పై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సైబర్ అవగాహన దివస్ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ వారు సైబర్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, వాట్సాప్‌లో వచ్చిన ఏపీకే ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయొద్దని, లోన్ యాప్‌లో లోన్ తీసుకోకూడదని, క్రెడిట్ కార్డు వంటి నేరాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా cybercrime.gov.inని సంప్రదించాలని, పోలీస్ సహాయం కోసం డయల్ 100కు సమాచారం అందజేయాలన్నారు. అనంతరం హుజూర్నగర్ సీఐ చరమందరాజు మాట్లాడుతూ అధిక లాభాలు వస్తాయని నమ్మి ఇన్వెస్ట్మెంట్ వంటివి పెట్టి మోసపోకూడదని సూచించారు. నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్ మాట్లాడుతూ సోషల్ మీడియాకు సంబంధించి మోసపూరిత ఖాతాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ కానిస్టేబుళ్లు మహేష్, సైదులు జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకటరమణ , ఉపాధ్యాయులు , విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ బుధవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద ధర్నా నిర్వహించి కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సాదినేని శ్రీనివాసరావు, పట్టణ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి హనుమంత రెడ్డి లు మాట్లాడుతూ బీజేపీ కార్యాలయం పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కనపర్తి సత్యప్రసాద్, సీనియర్ నాయకులు బంటు సైదులు, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు కొండేటి సరిత, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి సూర్యాపేట కిసాన్ మోర్చా ఇన్చార్జ్ చల్లమల్ల సీతారాం రెడ్డి జిల్లా నాయకులు రాజశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం పై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మునుగోడు

బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను కఠినంగా శిక్షించాలని ఆ పార్టీమండల అధ్యక్షుడు పెంబల జానయ్య అన్నారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో రోడ్డుపై నిరసన తెలిపారు . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధు సూధర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య ,బిజెపి బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, నియోజక వర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య , మండల ప్రధాన కార్యదర్శులు మొగుదాల లింగ స్వామి, అక్కెనపల్లి సతీష్ , దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య , మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్ , కొత్త శంకర్, ఏర్పుల క్రాంతి కుమార్, దళితమోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు రోడ్డు నియమాలు పాటించాలి

- ఎస్సై మహేంద్రనాథ్

నవతెలంగాణ-నూతనకల్

ఆటో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలని ఆటోకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. పరిమితికి మించిన ప్రయాణికులను ఆటోలో ఎక్కించరాదని సూచించారు. స్కూల్ పిల్లలను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు నెమ్మదిగా జాగ్రత్తగా గడపాలని పిల్లలను అధిక సంఖ్యలో ఆటోలో ఎక్కించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

'పెయింటింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి'

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పెయింటింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని జిల్లా పెయింటింగ్ యూనియన్ నూతన అధ్యక్షులు పాముల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే బాబి, కోశాధికారి మోర సైదులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక గాంధీ పార్కులో జిల్లా పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా గుండాల కృష్ణ, హెజాజు,వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా గుండాల చంద్రయ్య, ఎండి రఫీ, అర్జున్, ఉపాధ్యక్షులుగా సైదులు, పిట్టి, నబిదాస్, సహాయ కార్య దర్శులుగా అలీమ్, మేకల సతీష్, వైస్ జాయింట్ ప్రెసిడెంట్‌గా సాంబారు వెంకన్న కార్యవర్గ సభ్యులుగా చారగొండ్ల శ్రీనివాస్ బొజ్జ నాగరాజు, వేణు భుక్యా సాయి, సందీప్, శాంతి కుమార్ నజీర్, సుభాని బాయ్, వల్దాస్ అభినవ్, బచ్చలకూరి నాగయ్యలను ఎన్నుకున్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

నవ తెలంగాణ-మద్దిరాల

ఆటో డ్రైవర్ల ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని ఎస్సై వీరన్న తెలిపారు. బుధవారం భద్రత వారోత్సవాలు భాగంగా మండల కేంద్రము లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పని సరిగా డ్రైవింగు లైసెన్సు ,వాహన ఇన్సూరెన్స్, ఆటో రిజిస్ట్రేషన్ పేపర్లు కలిగి ఉండా లని,మద్యం సేవించి వాహనం నడిపిన,పరిమితి మించి ప్రయాణికులను రవాణా చేసిన, ఆటోలో టేప్ రికార్డర్ ఉంచిన వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని అన్నారు.ఆయన వెంట్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య,వీరాస్వామి,రాజేష్, మధు ఆటో డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునగాల

ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుకల సంస్కృతిక మహా పదర్శనను విజయవంతం చేయాలని ప్రజాయుద్ధ నౌక డాక్టర్ ఏపూరి సోమన్న తెలిపారు. బుధవారం ప్రచారరథ యాత్ర బరాఖత్ గూడెం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంత కు ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లాఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ, కళానేతల సంస్కృతిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాటేపాక శంక ర్, కళానేతల జిల్లాఅధ్యక్షులు వీ రస్వామి,ఎం.ఎస్.పి. జిల్లా ప్రధా న కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ పాల్గొన్నారు.





తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవూర

మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల నూతన కార్యవర్గ సమావేశం బుధవారం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణకాంత్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ధీరావత్ శంకర్ నాయక్,ప్రధాన కార్యదర్శి రమావత్ వాల్యా నాయక్,ఉపాధ్యక్షులు ధనావత్ సుశీల,కోశాధికారి ధీరావత్ హనుమ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానావత్ సైదులు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముడావత్ తిరుపతి నాయక్ ప్రకటించారు. అనంతరం వారికి జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణకాంత్ నాయక్ నియామక పత్రం అందజేసి అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన దాసరి ముత్తమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సయ్యద్ గఫార్ ముత్తమ్మ నివాసానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ బచ్చనబోయిన రమేష్, గునేబోయిన యాదయ్య, మల్లయ్య, రాములు, బచ్చనబోయిన కొండల్, వంగూరి సైదులు, ఉడుత పర్వతాలు, ఎడ్ల వెంకన్న , శ్రీరాములు, మేకల రాజు, కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య, చాంద్ పాష, సైదుసేన్, హుస్సేన్, మాద రమేష్, బారి యాదయ్య, టేకులపల్లి వెంకన్న, ఎరుకల వెంకటేష్, ఎడ్ల చంద్రయ్య, ఎడ్ల అంజి, పెద్దులు,మదగోని మారయ్య, దాసరి యాదయ్య, ఉడుత యాదయ్య, బొడ్డోజు మురళి, పల్లె అంజనేలు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మహా పడిపూజలో కోమటిరెడ్డి లక్ష్మీ

నవతెలంగాణ-నాంపల్లి



మండల కేంద్రానికి చెందిన గజ్జల అనంతలక్ష్మి కృష్ణారెడ్డి దంపతులు బుధవారం గ్రామంలోని శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి, సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మి పాల్గొని స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, గజ్జల శివారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, గఫార్, సంఘం గణేష్, నేతల కొండలు, మండలంలోని మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాలధారణస్వాములు పాల్గొన్నారు.

చందుపట్లలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదా రంగనాథ స్వామి లకు దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు మంగళహారతులతో విచ్చేసి పుష్ప కంకర్యం లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్ రావు మాట్లాడుతూ ఈ నెల 10న జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాటు పూర్తి చేసినట్లు తెలిపారు. 13 న జరిగే గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదాభక్త మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసిన సందర్భంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుర్కపల్లి మండలం పల్లెపాడు వద్ద ఆగి ఉన్న 5కిమీ కాల్వ పనులు పూర్తి చేయించి కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా వడపర్తి, అనంతారం, తాజ్ పూర్, హన్మపురం, భువనగిరి చెరువులు వడపర్తి కత్వ నుండి భువనగిరి మండలంలోని గ్రామాలకు మరియు బీబీనగర్ చెరువుకు నీటిని విడుదల చేసిన సందర్భంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు చేశారు. నీటిని విడుదల చేయటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.ప్రతిఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు గత పాలకుల వైఫల్యంతో రైతులు నష్టపోయారన్నారు.రైతులతో అధికారులతో మాట్లాడి సమిష్టి కృషి తో ఈ రోజు కాల్వ పనులు పూర్తి అయ్యాయని అన్నారు.5 కిమీ ఆగి ఉన్న కాల్వను 10రోజుల్లో పూర్తి చేసామని గత పాలకులు పదేండ్లవుతున్నా పూర్తి చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబురావు, చిన్నం శ్రీనివాస్, నానం కృష్ణ గౌడ్, పాశం శివానంద్, రైతులు పాల్గొన్నారు.



ఆగి ఉన్న రైల్‌గూడ్స్‌బోగిలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ రైల్వే స్టేషన్లో రామగుండం నుండి వాడి వెళ్లాల్సిన గూడ్స్ రైలుబండిలోని ఒక బోగిలో నుండి పొగలు రావడంతో బీబీనగర్ స్టేషన్‌మాస్టర్ ప్రమాదాన్ని గుర్తించి రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు.భువనగిరి అగ్నిమాపక శాఖకు కూడా సమాచారం అందజేయడంతో వారు ప్రమాదం చోటుకు చేరుకొని మంటలను ఆర్పివేశారు.



ధనుర్మాస పూజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ధనుర్మాస వేడుకల్లో భాగంగా పట్టణంలోని రైల్వేకాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మీ మందిరంలో బుధవారం మంగళశాసనం పాశురం వేడుకలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో వచ్చి ఆలయ పరిసరాల్లో దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు తిరుప్పావై పారాయణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకి రాముడు, శ్రీ నివాసబాబు, విక్రమ్, పద్మ, భవాని, కళ్యాణి, సుకన్య పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన

నవతెలంగాణ-చండూరు

బిజెపి కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం చండూరు పట్టణ కేంద్రంలో బిజెపి , బిజెఎంవై ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి గౌడ్, బిజెఎంవై రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బూతరాజు శ్రీహరి, రామలింగయ్య, శివ, శీను, గణేష్, శ్రీనివాస్, వెంకట్రెడ్డి, యాదయ్య, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఇటీవల పలువురు అనారోగ్యంతో మృతిచెందగా, పలు బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శనం సుదర్శన్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారుడు దర్శనం పులేందర్ ని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పంగ రాజు తండ్రి పంగ అంజయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారిని పరామర్శించారు. పారుపల్లి నర్సింహులు. అనారోగ్యంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యాధికారి డాక్టర్ యోగస్స్రి అధ్యక్షతన సిబ్బంది సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉప జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీ స్త్రీల నమోదు, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిక వ్యాధుల, క్షయ, కుష్టు వ్యాధుల గూర్చి అవగాహన కల్పించాలని, లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను తక్షణమే నెరవేర్చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి గుద్దేటి సైదులు అన్నారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన ఆ సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.వికలాంగులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , పెన్షన్ రూ.6,000 , చేయూత పెన్షన్ 4000 ,బ్యాక్లాగ్ పోస్టులు ప్రతి సంవత్సరం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్లో మాట ఇచ్చి వికలాంగులకు అన్యాయం చేస్తే సహించేది చేయలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మహిళా విభాగం నాయకురాలు రామేశ్వరి , శ్రీరామదాసు వెంకటాచారి, రవీందర్ నాయక్, జల్ల నరసింహ గౌడ్ , రవి, నేతల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

నవతెలంగాణ-నిడమనూరు



రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. బుధవారం మండల పరిధిలో ని పార్వతీపురం గ్రామం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులు ఆరోగ్యాంగా ఆరోగ్యాంగా ఉండాలనే ఉద్దేశం తోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ సెక్రెటరీ తోట చందర్ రావు ముంగి శివమారయ్య మాజీ సర్పంచ్ వంకా బ్రహ్మన్న రాంబాబు గిరి తదితరులు పాల్గొన్నారు.